
మంగళవారం 31 మార్చి 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



జగన్ విధ్వంస చెదల నుంచి..

చంద్రబాబు పునరుద్ధరణ వరకు!

పేదవాడి సొంతింటి విజయగాథ - 2.5 లక్షల గృహప్రవేశాల మహోత్సవం

- వివరాలు 4 లో.










# గృహ ప్రవేశాల పండుగ



- 2,50,893 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగింత
- ఈ ఏడాది డిసెంబర్‌లోపు మరో 4.5 లక్షల ఇళ్లు
- సంక్షేమంలో మర్చిపోలేని మాసంగా మార్చి
- విశాఖలో ప్యాలస్ కట్టుకున్న వ్యక్తి పేదలకు ఇళ్లు కట్టలేదు
- మన జలాల్లోకి పొరుగు రాష్ట్రాల జాలర్లు రాకుండా కట్టడి
- నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- లబ్ధిదారుల గృహ ప్రవేశాలకు హాజరైన ముఖ్యమంత్రి

2

ఈ ఏడాది చివరినాటికి మరో 4.5 లక్షల ఇళ్లను పేదవారికి నిర్మించి ఇస్తా. ఈ ఏడాది జూన్, సెప్టెంబరు మాసాల్లో గృహ ప్రవేశాలు చేసేలా లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వనున్నాం. కూటమి అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో ఇప్పటి వరకూ 5.5 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చాం. రాష్ట్రవ్యాప్తంగా 30చోట్ల నిర్మించిన 2,50,983 టిడ్కో, పీఎవైవై ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించారు. నేను హాజరైన ఒక్క తిరుపతి జిల్లాలోనే 15,659 ఇళ్లను నిర్మించి ఇచ్చాం. నాయుడుపేటలోని పుదూరువద్ద జీ ప్లస్ 3 తరహాలో నిర్మించిన భవన సముదాయాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. పార్కులు, వాకింగ్ ట్రాక్, విశాలమైన రహదారులు, అంగన్‌వాడీ, స్కూలు తదితర సదుపాయాలతో నిర్మించిన ఈ టిడ్కో భవనాలను ప్రారంభించిన అనంతరం లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. హైందవ సంప్రదాయ ప్రకారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం మరో ముస్లిం లబ్ధిదారు నివాసంలోనూ ప్రార్థనలు నిర్వహించి నూతన గృహంలో అడుగుపెట్టారు. ఇంటి వెలుపల మహిళా లబ్ధిదారు పేరిట ఏర్పాటు చేసిన నేమ్ బోర్డును కూడా ముఖ్యమంత్రి స్వయంగా తగిలించారు. ప్రతీ ఇంటిపైనా పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ పొదుపు చేసే ఉపకరణాలను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈమేరకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియన్సీ సంస్థతో రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుంది. అనంతరం మరికొందరు లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన స్వాధీన పత్రాలను ఇంటి తాళాలను అప్పగించారు.



## సామాజిక విప్లవంగా

# అమలు

- నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శులు కావాలి
- అసమానతలు తగ్గాలి... సమాన అవకాశాలు దక్కాలి
- పేదలకు సాయమే కాదు.. మార్గ నిర్దేశమూ చేయాలి
- పద్మావతి వర్సిటీలో పీ4 వార్షికోత్సవాల్లో సీఎం చంద్రబాబు
- పేదలకు అండగా నిలిచిన మార్గదర్శులకు సత్కారం

3

సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపి, పేదల జీవన ప్రమాణాలు పెంచడమే పీ4 లక్ష్యం. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు ముందుకు రావాలి. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 మహాయజ్ఞం ప్రారంభించి ఏడాది పూర్తి కావడం సంతోషంగా ఉంది. పేదరికంలేని సమాజం కోసం మొదలు పెట్టిన పవిత్ర యజ్ఞంలో నిస్వార్థంగా సేవ చేసిన వారందరికీ పాదాభివందనాలు. ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేపడతాం కానీ ఈ కార్యక్రమం ఇచ్చిన తృప్తి మరెందులోనూ లేదు. ఇది మొదటి అడుగు మాత్రమే. ఒక్క ఏడాదిలో 2 లక్షలకు పైగా కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. సమాజంలో అట్టడుగున ఉన్న 20శాతం పేదల్ని 10 శాతం సంపన్న వర్గాలు ఆదుకోవాలంటూ ఆరోజు నేనిచ్చిన పిలుపునకు ప్రతి ఒక్కరూ అద్భుతంగా స్పందించారు. గతేడాది ఉగాది నాడు పీ4 ప్రారంభించాం. ఈ ఏడాది ఉగాది నాటికి 2 లక్షల కుటుంబాల్లో మార్పు తేవడం ఎంతో సంతృప్తినిచ్చింది. గడచిన 12 నెలల్లో 1.06 లక్షలమంది మార్గదర్శులు ముందుకొచ్చి 10.97 లక్షలమంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రంలో ఎవరూ ఒంటరి కాదు. ప్రజల కష్టాలను పంచుకునే వారుంటారని -పీ4 నిరూపిస్తోంది.



## వాళ్లకే క్లారిటీ లేదు!

అమరావతిపై వైసీపీ నేతలు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి నారాయణ

7

## విద్యుత్ పనుల్లో వేగంపెంచండి

- పీఎం సూర్యఘర్ కనెక్షన్లు వేగవంతం చేయాలి
- నాణ్యమైన సోలార్ ప్యానెల్స్ వాడండి
- గోదావరి పుష్కరాలకు సన్నద్ధం కావాలి
- ఈపీడీసీఎల్ సమీక్షలో మంత్రి గొట్టిపాటి దిశానిర్దేశం

7

## పేదలు, మహిళల కళ్లల్లో వెల్లివిరిసిన ఆనందం

- టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల్లో మంత్రి నిమ్మల
- లబ్ధిదారులకు ఇంటి తాళాలతో పాటు చీరలు అందజేత

8



## ప్రజా రాజధానిపై పగబట్టిన జగన్ సైకో ముఠా

మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు



11

## చంద్రబాబుతోనే పేదల సొంతింటి కల సాకారం

- కూటమి రాకతో టిడ్కో ఇళ్లకు మహర్దశ
- నేడు 2.5 లక్షల టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందజేత
- టౌన్‌షిప్పుల మాదిరిగా టిడ్కో రహదారులు: మంత్రి సవిత



5

చైతన్యరథం

# గృహ ప్రవేశాల పండుగ

- 2,50,893 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగింత
- ఈ ఏడాది డిసెంబర్‌లోపు మరో 4.5 లక్షల ఇళ్లు
- సంక్షేమంలో మర్చిపోలేని మాసంగా మార్చి
- విశాఖలో ప్యాలస్ కట్టుకున్న వ్యక్తి పేదలకు ఇళ్లు కట్టలేదు
- మన జలాల్లోకి పొరుగు రాష్ట్రాల జాలర్లు రాకుండా కట్టడి
- నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- లబ్ధిదారుల గృహ ప్రవేశాలకు హాజరైన ముఖ్యమంత్రి




నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల ప్రారంభం అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

నాయుడుపేట(చైతన్యరథం): ఈ ఏడాది చివరినాటికి మరో 4.5లక్షల ఇళ్లను పేదవారికి నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ఏడాది జూన్,సెప్టెంబరు మాసాల్లో గృహ ప్రవేశాలు చేసేలా లబ్ధిదారులకు ఇళ్లు ఇస్తామని ప్రకటించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో ఇప్పటి వరకూ 5.5 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చామన్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30చోట్ల నిర్మించిన 2,50,983 టిడ్కో, పీఎంఏవై ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించారు.తాను హాజరైన ఒక్క తిరుపతి జిల్లాలోనే 15,659ఇళ్లను నిర్మించి ఇచ్చామని సీఎం వివరించారు. నాయుడు పేటలోని పుదూరువద్ద జీ ప్లస్ 3 తరహాలో నిర్మించిన భవన సముదాయాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. పార్కులు, వాకింగ్ ట్రాక్, విశాలమైన రహదారులు, అంగన్‌వాడీ, స్కూలు తదితర సదుపాయాలతో నిర్మించిన ఈ టిడ్కో భవనాలను ప్రారంభించిన అనంతరం లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. హైందవ సంప్రదాయ ప్రకారం నిర్వహించిన సత్యనారాయణస్వామివ్రతంలో పాల్గొని కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం మరో ముస్లిం లబ్ధిదారు నివాసంలోనూ ప్రార్థనలు నిర్వహించి నూతన గృహంలో అడుగుపెట్టారు. ఇంటి వెలుపల మహిళా లబ్ధిదారు పేరిట ఏర్పాటుచేసిన నేమ్ బోర్డును కూడా ముఖ్యమంత్రి స్వయంగా తగిలించారు. ప్రతీ ఇంటిపైనా పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ పొదుపు చేసే ఉపకరణాలను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈమేరకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియన్సీ సంస్థతో రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుంది. అనంతరం మరికొందరు లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన స్వాధీన పత్రాలను ఇంటి తాళాలను అప్పగించారు. గతంలో పీఎంఏవై కింద కేంద్రం ఇచ్చిన డబ్బులను కూడా గత పాలకులు దుర్వినియోగం చేశారని సీఎం ఆక్షేపించారు. గత ప్రభుత్వం రూ.816 కోట్ల మేర అప్పు పెట్టిందని.. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లు కట్టేందుకు ప్రయత్నించిందన్నారు. పేదలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి కల్పించిందని ముఖ్యమంత్రి ఆక్షేపించారు.

## సంక్షేమంలో మార్చినెల కొత్త రికార్డులు

గడచిన 21 నెలల్లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని.. ఈపరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ఆదాయం-వ్యయం ఎలా ఉన్నా... సంక్షేమానికి, అభివృద్ధికి మాత్రం లోటు లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పింఛన్లకు ఇప్పటికి దాదాపు రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. తల్లికి వందనం, దీపం 2, స్త్రీశక్తి సహా ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించామన్నారు. ఈ మార్చి నెల సంక్షేమంలో కొత్త రికార్డులు సృష్టించింది. వరాలను తెచ్చిందన్నారు. మార్చి 8న మహిళా దినోత్సవం రోజు లక్ష మంది పారిశ్రామిక వేత్తలుగా ప్రకటించామని..ఈ ఏడాది 5లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని పెట్టుకున్నామని స్పష్టం చేశారు. రైతుకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులను విడుదల చేశామని.. 47 లక్షల మంది రైతులకు రూ. 2,676 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్టు వివరించారు. ఉగాది కానుకగా నిరుద్యోగ యువత కోసం 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చామని అన్నారు. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌కు నెల్లూరు జిల్లాలో శంకుస్థాపన చేసుకున్నామని.. రక్షణ రంగంలో మన రాష్ట్రం కీలకం అవుతుందన్నారు. వెయ్యి మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. 12.76 లక్షల మంది దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా ఈ నెలలోనే కల్పించామని సీఎం తెలిపారు. ఉగాది రోజున 6,787 మంది పేదలకు రూ. 56 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదల చేశామన్నారు. రంజాన్ తోఫాగా ఇమామ్, మౌజన్లకు రూ. 45 కోట్ల గౌరవ వేతనాలు చెల్లించామని స్పష్టం చేశారు. పోలవరం నిర్వాసితులకు రూ.226 కోట్ల పునరావాస నిధులను విడుదల చేశామన్నారు. అన్నింటికీ మించి రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలో కీలకమైన ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని.. ఈ పరిశ్రమ ద్వారా రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని, లక్ష ఉద్యోగాలు ఒకే ఒక్క పరిశ్రమతో మనకు దక్కాయన్నారు. గత ప్రభుత్వం చిన్న కాంట్రాక్టర్లకు నిలిపివేసిన రూ.2,000 కోట్ల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి 50 వేల కుటుంబాల్లో ఆనందాన్ని తీసుకువచ్చామని తెలిపారు. అంతకుమించి. 5 కోట్ల ప్రజల కలలు నెరవేర్చే ప్రజా రాజధానికి చట్టబద్ధత కల్పించమని కేంద్రాన్ని కోరుతూ శాసన సభలో తీర్మానం చేశామన్నారు.

## 2029నాటికి 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

2029 నాటికి రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలు ఉండ కూడదన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మొత్తం 17లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. 2014-19లో 8.19 లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టి పేదలకు అప్పగించామని వివరించారు.గతపాలకులు అన్ని వ్యవస్థల్నీ అస్తవ్యస్తం చేశారని వాటన్నిటినీ గాడిలో పెడుతున్నామన్నారు. గత పాలకులు పేదవాళ్ల పొట్టకొట్టారని..వారికి తీరని అన్యాయం చేశారని అన్నారు.గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 6.5 లక్షల ఇళ్లు మాత్రమే కడితే 21 నెలల్లోనే తాము 5.5 లక్షల ఇళ్లను కట్టి పేదవాళ్లకు అప్పగించామన్నారు. గత పాలకులు ప్రజావేదికతో విధ్వంసాన్ని మొదలు పెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసి.. కేంద్రం ఇచ్చిన డబ్బులు కూడా మళ్లించారన్నారు. అవినీతి, అక్రమాలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఎం ఆక్షేపించారు. ఇళ్ల కోసం లబ్ధిదారులు కట్టిన రూ.174 కోట్లను కూడా వాడేసుకున్నారని అన్నారు. 22 వేల మంది లబ్ధిదారులకు ఆ డబ్బులను తక్షణమే చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. 300 చదరపు అడుగుల ఇల్లు ఉచితమని, 350,400 చదరపు అడుగుల ఇళ్లు రాయితీపై ఇస్తామని ప్రగల్భాలు పలికి మోసం చేశారన్నారు. నివాస యోగ్యం కాని స్థలాలను ఇచ్చి ఇళ్లు కట్టించే ప్రయత్నం చేసి రూ.3,109 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని సీఎం వ్యాఖ్యానించారు. శ్మశానాల్లో, వాగుల్లో, బురద నేలల్లో స్థలాలు ఇచ్చి ఎవరికీ ఉపయోగపడకుండా చేశారన్నారు. ఈ పరిస్థితిని మారుస్తూ పేదలు మురికివాడలు కాకుండా పరిశుభ్రమైన ప్రాంతాల్లో ఉండాలన్న లక్ష్యంతో అన్ని సదుపాయాలతో ఇళ్లను నిర్మిస్తున్నట్టు వివరించారు. విశాఖలో ప్యాలస్ కట్టుకున్న వ్యక్తి పేదలకు ఇళ్లు కట్టడానికి మీనమేషాలు లెక్కించారన్నారు.

## ఏప్రిల్‌నుంచి ఆకస్మిక తనిఖీలు

అందరికీ ఇళ్లు కార్యక్రమం కింద రాష్ట్రంలో పేదలకు ఉచితంగా ఇళ్లస్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్తులో ప్రతీ ఇంటికీ పైపు ద్వారా గ్యాస్ సరఫరా చేస్తామన్నారు. ఉచిత సిలెండర్‌కు ఇచ్చే డబ్బులు ప్రతీ రెండు నెలలకూ వినియోగదారులకు చెల్లిస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని కూడా గత పాలకులు నిర్వీర్యం చేశారన్నారు. కేంద్రాన్ని ఒప్పించి 2028 వరకూ ఈ పథకం కొనసాగించేలా చేశామన్నారు.

2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన కూడా జరుగుతుందని.. మహిళలకూ చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే మహిళలకు టీడీపీ, ఎన్డీఏలు స్వాగతం పలుకుతాయన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతోనే అనునిత్యం పనిచేస్తున్నామని సీఎం వివరించారు. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు వచ్చేలా వ్యవస్థను గాడిలో పెట్టామన్నారు. పెన్షన్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పౌర సేవల అమలులో ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. పౌర సేవలు అందించటంలో చక్కగా పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అభినందనలు తెలియచేస్తున్నట్టు వివరించారు. సేవలు సరిగ్గా అందని చోట సరిచేసుకోవాలని సీఎం హెచ్చరించారు. ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని సీఎం స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయాన్ని అనుసరించే పాలన మెరుగు పర్చుకుంటున్నామని తెలిపారు. ప్రజలు ఓటేసి కూటమికి అధికారం ఇచ్చారని.. కానీ ఒకాయన ప్రతిపక్ష హోదా ఇమ్మని అడుగుతున్నారని.. ఆ హోదా ఇచ్చేది ప్రజలే కానీ తాను కాదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. రాజకీయాల్లో ఉన్న వ్యక్తులు ప్రజలకు మేలు చేయాలని కానీ విధ్వంసం చేయకూడదన్నారు. అలాంటి వారిని దూరం పెట్టాల్సిన అవసరముందన్నారు. 2028 నాటికి తాను రాజకీయ జీవితంలోకి అడుగుపెట్టి 50 ఏళ్లు పూర్తి అవుతుందని.. ఎలాంటి ఆరోపణలూ లేని తనపై కేసులు పెట్టి జైల్లో వేశారని ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని సీఎం ప్రశ్నించారు. ఇంకా కొందరు సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా పోస్టులు పెట్టి ఆడబిడ్డలను రోడ్డుపైకి లాగుతున్నారని.. దీనిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ముఖ్యమంత్రి బాగా పనిచేస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని గత పాలకుడు ఏపీని గంజాయికి, డ్రగ్స్ కు అడ్డాగా మార్చారన్నారు. కూటమి ప్రజాప్రభుత్వం అనునిత్యం రాష్ట్రంలో సంపద సృష్టికే ప్రయత్నిస్తోందన్నారు. సమర్థవంతమైన నిర్వహణతో సంక్షేమం అభివృద్ధి సమతూకంగా చేపడుతున్నామన్నారు.

## మత్స్యకారులకు అండగా ప్రజాప్రభుత్వం

అటానమస్ షిప్ యార్డు వల్ల స్థానిక మత్స్యకారులు ఎవరికీ అన్యాయం జరగదని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పొరుగు రాష్ట్రాల జాలర్లు మన జలాల్లోకి రానివ్వకుండా కట్టడి చేస్తామని స్పష్టం చేశారు. నెల్లూరు తీరప్రాంతానికి ప్రత్యేకంగా రెండు గస్తీ బోట్లను మంజూరు చేస్తున్నట్టు వివరించారు. పొరుగు రాష్ట్రాల జాలర్ల కారణంగా స్థానిక మత్స్యకారులకు ఎలాంటి నష్టం జరక్కుండా చూడాల్సిన బాధ్యతను తిరుపతి, నెల్లూరు జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి అప్పగించారు. తమిళనాడు, పాండిచ్చేరి నుంచి వచ్చిన జాలర్లు ఈ ప్రాంతంలో చేపల వేట చేసుకోడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. అవసరం మేరకు మరో 4 బోట్లను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

చేపల వేట నిషేధ సమయంలో జాలర్లకు ఇచ్చే భృతిని మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేలకు పెంచామని.. దీని కోసం 1.29 లక్షల మంది కుటుంబాల ఖాతాల్లో రూ.259 కోట్లు జమ చేశామన్నారు. ఇక మత్స్యకారుల పొట్టకొడుతూ గత ప్రభుత్వం తెచ్చిన 217 జీవోను కూడా రద్దు చేసి స్థానిక నీటి వనరుల్లో జాలర్లకే వేట అనుమతిని పునరుద్ధరించామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, కొలుసు పార్థసారథి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

చైతన్యరథం




# సామాజిక విప్లవంగా పీ4 అమలు

- నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శులు కావాలి
- అసమానతలు తగ్గాలి... సమాన అవకాశాలు దక్కాలి
- పేదలకు సాయమే కాదు.. మార్గ నిర్దేశమూ చేయాలి
- పద్మావతీ వర్సిటీలో పీ4 వార్షికోత్సవాల్లో సీఎం చంద్రబాబు
- పేదలకు అండగా నిలిచిన మార్గదర్శులకు సత్కారం

తిరుపతి (చైతన్య రథం): సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపి, పేదల జీవన ప్రమాణాలు పెంచడమే పీ4 లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, సమాజంలో అసమానతలు తగ్గించేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. తిరుపతి శ్రీ పద్మావతీ మహిళా యూనివర్సిటీలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీ4 వార్షికోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన లక్ష్యంతో చేపట్టిన పీ4 కార్యక్రమంపై వీడియో ప్రదర్శించారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శులు అందిస్తున్న ఆర్థిక చేయూత, గ్రామాల్లో తీసుకొచ్చిన మార్పులతోపాటు జీవనోపాధి, వివిధ రంగాల్లో శిక్షణ, చదువుకు సాయం, గృహ నిర్మాణంవంటి వాటిల్లో లబ్ధి పొందిన బంగారు కుటుంబాలకు సంబంధించి ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రదర్శించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

## మార్పునకు నాంది పలికాం

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 మహా యజ్ఞం ప్రారంభించి ఏడాది అయినందుకు సంతోషం గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. “పేదరికంలేని సమాజంకోసం మొదలు పెట్టిన పవిత్ర కార్యక్రమంలో నిస్వార్థంగా సేవ చేసిన వారందరికీ పాదాభివందనాలు చేస్తున్నాను. మనస్ఫూర్తిగా అభి నందిస్తున్నాను. ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేపడతాం కానీ ఈకార్యక్రమం ఇచ్చిన తృప్తి మరెందు లోనూ లేదు. ఇది మొదటి అడుగు మాత్రమే. ఒక్క ఏడాదిలో 2లక్షలకు పైగా కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. సమాజంలో అట్టడుగున ఉన్న 20శాతం పేదల్ని 10శాతం సంపన్న వర్గాలు ఆదుకోవాలంటూ




ఆరోజు నేనిచ్చిన పిలుపునకు ప్రతి ఒక్కరూ అద్భుతంగా స్పందించారు.గతేడాది ఉగాది నాడు పీ4 ప్రారంభించాం. ఈ ఏడాది ఉగాది నాటికి 2 లక్షల కుటుంబాల్లో మార్పుతేవడం ఎంతో సంతృప్తినిచ్చింది. గడచిన 12 నెలల్లో 1.06 లక్షలమంది మార్గదర్శులు ముందుకొచ్చి 10.97 లక్షలమంది బంగారు కుటుం బాలను దత్తతతీసుకున్నారు.రాష్ట్రంలో ఎవరూ ఒంటరి కాదు.ప్రజల కష్టాలను పంచుకునే వారుంటారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీమేరకు సూపర్ సిక్స్ విజయవతంగా అమలు చేశాం. 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. దీనికోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడాదికి రూ.33వేలకోట్లు ఖర్చు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం, దివ్యాంగ శక్తి, మత్స్యకారసేవలో,ఆటో డ్రైవర్ల సేవలో,అన్నదాత సుఖీభవవంటి ఎన్నో కార్యక్రమాలు అమలుచేస్తున్నాం. ఒకప్పుడు సంపద తక్కువగా ఉండేది. ఇప్పుడు పెరిగింది. పెరిగిన సంపదతోపాటు వ్యత్యాసాలూ పెరిగాయి. సంపద సృష్టించడానికి, మెరుగైన వసతులు కల్పించేందుకు పీ3 ఉపయోగపడింది. పీ4తో సమాజంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందాలి. 25 ఏళ్ల క్రితం నేను హైదరాబాద్‌లో ఐటీ ప్రారంభిస్తే హేళన చేశారు. నా పిలుపును అందుపుచ్చుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో నిలిచారు. ఆనాడు జన్మభూమి వంటి కార్యక్రమాలకు పిలుపునిస్తే... ప్రజలు, ఎన్‌ఆర్‌ఐలు, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ముందుకు వచ్చారు. గ్రామాల్లో మార్పులు తెచ్చారు. జన్మభూమి ప్రోగ్రామ్ ఒక కేస్ స్టడీ. పేదరిక నిర్మూలన కోసం ఇదేతరహా కార్యక్రమం అమలు చేయాలని పీ4 ఉద్యమం తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## గివ్ బ్యాక్ టు ది సొసైటీ

గివ్ బ్యాక్ టు ది సొసైటీ పేరిట పీ4 ఉద్యమానికి ఊపిరిపోశాం. ఒకసారి సాయం చేసి వదిలేయకూడదు. మధ్యలో వదిలేస్తే అనుకున్న ఫలితాలు రావు. ఎన్టీఆర్, అంబేద్కర్, అబ్దుల్ కలామ్, ప్రధాని మోదీవంటి వారంతా దిగువ, మధ్య తరగతి కుటుంబాల్లో పుట్టి అవకాశాలను అందిపుచ్చుకున్నవారే. కుప్పంలో టీవీఎస్, మెగా, అదానీ కంపెనీలు 8,904 కుటుంబాలను దత్తత తీసుకున్నాయి. పీ4 కింద ఒక సొసైటీ ఏర్పాటు చేశాం. వారు నిరంతరం పని చేస్తారు. శ్రీనిరాజువంటివారు పీ4 కింద మరింత సాయం





చేస్తామని చెప్పడం అభినందనీయం. రెండో ఏడాది పూర్తయ్యే నాటికి మరింత మంది బంగారు కుటుంబాలకు సాయం చేయాలి. పేదలకు వీలైనంత సాయంచేసి పీ4 ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

## దేశ నిర్మాణంలో మార్గదర్శులు భాగస్వాములు

“మార్గదర్శులు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించడంతోపాటు వారి గౌరవం పెంచేందుకు నావంతు కృషి చేస్తాను. మార్గదర్శులు చేసే కార్యక్రమాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహకరిస్తాం. అలాగే మార్గదర్శులను అవార్డులతో సత్కరిస్తున్నాం. రాష్ట్రస్థాయిలో ఆదర్శ మార్గదర్శి, జ్ఞాన మార్గదర్శి, సామాజిక సహకార మార్గదర్శి పేరిట మూడు అవార్డులు అందిస్తున్నాం. జిల్లాస్థాయిలో విశిష్ట మార్గదర్శి పేరిట ఒక అవార్డు, మరో ముగ్గురికి ప్రశంసా పత్రాలు, నియోజకవర్గ స్థాయిలో ముగ్గురు మార్గదర్శులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్నాం. నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శులు కావాలి. ఆకాశమే హద్దుగా సాయం చేయాలి. మనందరం అట్టడుగున ఉండే పేదల జీవితాలకు చేయూత అందించాలి. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. దీనికి మార్గదర్శులుగా మారి అందరూ చేతులు కలిపి స్వర్ణాంధ్ర-2047 సాధిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అనంతరం పీ4 ప్రయాణం వార్షిక హ్యాండ్ బుక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం పేదలకు అండగా నిలిచిన వారికి పీ4 అవార్డుల ప్రదానం జరిగింది. పలువురు మార్గదర్శులకు ముఖ్యమంత్రి శాలువా కప్పి, మెమెంటోతో సత్కరించారు.



## జగన్ విధ్వంస చెదల నుంచి..

# చంద్రబాబు పునరుద్ధరణ వరకు!

### పేదవాడి సొంతింటి విజయగాథ -2.5 లక్షల గృహప్రవేశాల మహోత్సవం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదల ఆత్మగౌరవ ప్రతీక అయిన ఏపీ టిడ్కో ప్రాజెక్టు, గత ఐదేళ్ల రాజకీయ కక్షలో చిక్కుకుని విలవిలలాడింది. 2014-19 మధ్య షేర్ వాల్ సాంకేతికతతో, సుమారు రూ.38,265 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన లక్షలాది ఇళ్లను,2019 తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం కేవలం 'గత ప్రభుత్వ ముద్ర' ఉందనే నెపంతో బులుగు రంగులు పూసి, అటకెక్కించింది. ఆనాడు 'సమీక్షల'పేరిట కాలయాపన చేయడంతో, దాదాపు 1.28లక్షల ఇళ్లు పిచ్చిమొక్కలు మొలిచి,పాములకు నిలయాలుగా మారి శిథిలావస్థకు చేరాయి. టిడ్కో నిధులను ఇతర పథకాలకు మళ్లించ డంతో కాంట్రాక్టర్లకు బిల్లులు ఆగిపోయి పనులు నిలిచిపోయాయి. దీనివల్ల ఇళ్ల కోసం అప్పులు చేసి డబ్బులు కట్టిన 83,865మంది పేదలకు, వారు చెల్లించిన రూ.173కోట్ల సొమ్మును కూడా వెనక్కి ఇవ్వకుండా గత ప్రభుత్వం వారిని నట్టేట ముంచింది. ఇల్లు చేతికి రాకపోయినా బ్యాంకులనుంచి నోటీసులు అందుకుంటూ వేలాది కుటుంబాలు ఐదేళ్లపాటు నరకం అనుభవించాయి.





అయితే జూన్ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టుకు పూర్వవైభవం తెచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించింది. కేవలం 21నెలల స్వల్ప వ్యవధిలోనే 5,50,314 ఇళ్లను నిర్మించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. విద్యుత్, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పార్కులువంటి మౌలిక వసతులను కల్పిస్తూ అసం పూర్తిగా ఉన్న ప్రతి ఇటుకనూ పేర్చింది. ఈ క్రమం లోనే మార్చి 30 సోమవారం నాయుడుపేట వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకే విడత లో 2,50,893 పేద కుటుంబాలకు గృహప్రవేశం చేయిస్తూ చారిత్రక ఘట్టాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పండుగలో 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లున్నాయి.


గత ప్రభుత్వం పేదల కళ్లలో కన్నీళ్లు మిగిల్చితే, నేటి ప్రభుత్వం పట్టణాల్లో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతా ల్లో 3 సెంట్లు స్థలం ఇవ్వడమే కాకుండా.. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రూ.50,000 నుంచి రూ.లక్ష వరకు అదనపు ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలుస్తోంది. 2029నాటికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో సాగుతున్న ఈ ప్రస్థానం, సుపరిపాలనకు నిలువెత్తు సాక్ష్యం. మేస్త్రీ చంద్రబాబు పాలకుడిగా ఉంటేనే సొంతింటి కల నిజమవుతుంది. ఇలా గౌరవప్రదమైన లక్షలాది ఇళ్లను పేదలకు కట్టి ఇవ్వగలడనే గట్టి నమ్మకం నేడు ప్రజల్లో ఏర్పడింది.



## పవన్‌కు ధన్యవాదాలు

**ఎక్స్ పోస్టులో సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కూటమి పక్షాల ఐక్యతకు మీరు అందిస్తున్న సహకారం అభినందనీయం. నాకున్న అనుభవానికి తోడుగా ఉత్తమ ఆకాంక్షలు, ఆదర్శాలు కలిగిన మీవంటి ప్రజానేతలు కలిసివస్తే రాష్ట్రానికి, దేశానికి ఎంతటి మేలు జరుగుతుందో గత 20 నెలల పాలన ఒక నిదర్శనం. కూటమి ఐక్యతాస్ఫూర్తి ఇలాగే పదికాలాలు కొనసాగాలని కోరుకుంటున్నా" అని చంద్రబాబు పేర్కొన్నారు.



## పవనన్నకు కృతజ్ఞతలు

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. "ఎక్స్"లో పోస్టు పెడుతూ.. "రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం కూటమి స్ఫూర్తి వివరించిన పవనన్నకు తెలుగుదేశం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.





**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి నాయుడుపేటలో ఘన స్వాగతం పలికిన నెల్లూరు, తిరుపతి జిల్లాల ఎమ్మెల్యేలు, నేతలు, అధికారులు.**









చైతన్యరథం

# చంద్రన్నా... మా ఇంటికి రా అన్నా..

- మా జీవితాలు మార్చారు... ఉండటానికి ఇళ్లు నిర్మించారు
- తిరుపతిలో సీఎం చంద్రబాబుతో పీ4 లబ్ధిదారు ఎస్టీ మహిళ సుబ్బమ్మ
- తప్పకుండా వస్తానని సుబ్బమ్మకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి

తిరుపతి (చైతన్య రథం): "మాకు సాయం చేయడానికి టీవీఎస్ ట్రస్ట్ ముందుకొస్తే 3 నెలల దాకా నమ్మలేదు... వెళ్లలేదు. అయినా పదేపదే మాతో మాట్లాడి మాకు నమ్మకం కల్పించారు. మూడు నెలల తర్వాత నమ్మి మా ఆధార్ కార్డులతో బయటకు వచ్చాం" అని బంగారు కుటుంబం లబ్దిదారు.. తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని గుండ్లసముద్రం ఎస్టీ కాలనీ చెందిన పంజా సుబ్బమ్మ గుర్తు చేసుకున్నారు. పీ4 కార్యక్రమంలో తన మనసులోని మాటను ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెప్పుకుంటూ.. "ఇళ్లనుంచి రావాలంటే కాల్వ దాటాలి... ముందు కాల్వపై వారధి నిర్మించారు. గ్రామంలోని నీరు తాగే నలుగురు చనిపోయారు. మంచి నీళ్లివ్వండి.. ఉప్పు నీళ్లు తాగి ఇబ్బందులు పడుతున్నామని చెప్పాం. వెంటనే వాటర్ ప్లాంట్ కట్టించారు. తర్వాత ఆరోగ్యంగా ఉండగలిగాం. ఖాళీగా ఉండకుండా 9 గొర్రెలు, ఒక పొట్టేలు, 10 కోళ్లను అందించారు. వ్యాధులు వస్తున్నాయని వైద్య పరీక్షలు, కళ్ల ఆపరేషన్ చేయించారు. మాకు ఉండేందుకు ఇళ్లు కట్టించారు.



గతంలో మా ఇళ్లకు వచ్చిన చుట్టాలు ఈ ఎడారి, అడవుల్లో ఎలా ఉంటున్నారని గేలిగా మాట్లాడారు. కానీ ఇప్పుడు టీవీఎస్ సంస్థ వాళ్లు కట్టించిన ఇళ్లు... మమ్మల్ని గేలిచేసిన వారి ఇళ్లకంటే బాగున్నాయి. నీళ్లు, విద్యుత్, రహదారులు మాకు ఇస్తున్నారు. ఊర్లో ఇంటిచుట్టూ గొర్రెలు, మేకలు, ఇళ్లను చూసుకుంటుంటే కడుపు నిండిపోతోంది. మాకు ఊర్లో రచ్చబండ కట్టించడన్నా. చంద్రన్నా మా ఇంటికి రాన్నా... నువ్వు బాగుంటే మేం బాగుంటాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును మనసారా ఆహ్వానించింది.

చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. వేదికపైవున్న కలెక్టర్‌కు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. వేదికనుంచే సుబ్బమ్మకు హామీనిస్తూ.. "తప్పకుండా మీ ఊరికి వస్తా.. అతిథిగా వస్తా.. నీ ఆనందం, మీ ఊరి ఆనందం చూడటానికి వస్తా. ఓ వందమందికి సరిపడేలా కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాం" అని చంద్రబాబు పెద్దావిడకు మాటిచ్చారు.

# చంద్రబాబుతోనే పేదల సొంతింటి కల సాకారం

- కూటమి రాకతో టిడ్కో ఇళ్లకు మహర్దశ
- నేడు 2.5 లక్షల టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు అందజేత
- టౌన్‌షిప్పుల మాదిరిగా టిడ్కో రహదారులు: మంత్రి సవిత
- లక్ష్మీనగర్‌లో ఘనంగా టిడ్కో ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు

కడప (చైతన్య రథం): పేదల సొంతింటి కల సీఎం చంద్రబాబు నెరవేర్చారని, టిడ్కో గృహ సముదాయాలను విశాలమైన రహదారులు, మెరుగైన సౌకర్యాలతో లబ్ధిదారులు అందజేశారని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.టౌన్ షిప్ మాదిరిగా టిడ్కో గృహ సముదాయలను అభివృద్ధి చేశారన్నారు. 2019 నాటికే టిడ్కో ఇళ్లన్నీ 90 శాతం పనుల పూర్తయ్యాయని, తరవాత వచ్చిన జగన్ మిగిలిన పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయడంలో విఫమయ్యారని మండిపడ్డారు. చివరికి కడపలో టిడ్కో ఇళ్లను సైతం పూర్తిచేయాలని చేతకాని నాయకుడు జగన్ అని తీవ్రంగా విరుచుకు పడ్డారు. కూటమి ప్రభుత్వం రాకతోనే పేదలకు టిడ్కో ఇళ్లు అప్పగించే పని చేపట్టామన్నారు. నగరంలోని లక్ష్మీనగర్ లో సోమవారం టిడ్కో గృహ సముదాయాల్లో లబ్ధిదారులతో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవీరెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, దేశంలో మొట్టమొదటిసారిగా పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తిగా పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు 2014-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ ఇళ్లు, టిడ్కో ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. పేదల సొంతింటి కల టీడీపీ, కూటమి ప్రభుత్వాలతో సాధ్యమన్నారు. సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి అని, వారి అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలను అందరూ అందుకున్నారా..? అంటూ సభకు హాజరైన మహిళలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అందుకు వారంతా అందుకున్నామని తెలపడంతో, మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు.

### టౌన్ షిప్పులా టిడ్కో సముదాయం

పేదలు ఇళ్లంటే ఏదో సాదాసీదాగా కాకుండా గౌరవ ప్రదంగా జీవనం సాగించేలా, అన్ని మౌలిక సదుపాయలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు టిడ్కో గృహ సముదాయాలను నిర్మించారన్నారు. విశాల రహదారులు, డివైదర్లతో గేటెడ్ కమ్యూనిటీలు, టౌన్ షిప్పులు మాదిరిగా టిడ్కో గృహ సముదాయాలను తీర్చిదిద్దారన్నారు. అన్ని గృహ లబ్ధిదారులు పచ్చదనం పెంచేలా తమ ఇళ్ల ముందు మొక్కలు పెంచాలన్నారు.

### చేతకాని జగన్...

2019 ఎన్నికల తరవాత అధికారంలోకి వచ్చిన జగన్...టిడ్కో గృహ సముదాయాలను గాలికొలిలేశారని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. కమిషన్ల కోసం టిడ్కో ఇళ్లకు రంగులు వేసి జేబులు నింపుకున్నారని విమర్శించారు. టిడ్కో గృహ సముదాయాల పేరుతో బ్యాంకుల తెచ్చిన రుణాలు దారి మళ్లించారు. దీంతో ఈ భారం లబ్ధిదారులపై పడిందన్నారు. అటు ఇళ్లు రాక... ఇటు బ్యాంకుల నుంచి ఈఎంఐలు చెల్లించాలని ఒత్తిళ్లు రావడంతో లబ్ధిదారులు తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. చిట్టచివరికి కడపలోని టిడ్కో ఇళ్లను పూర్తి చేయలేని చేతకాని నాయకుడు జగన్ అని మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, టిడ్కో గృహ సముదాయాల్లో పనులు పూర్తి చేసి, సకల సౌకర్యాలతో లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తున్నామన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలన్న సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి టిడ్కో గృహ సముదాయాల్లో సామూహిక గృహ ప్రవేశాలే నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవీరెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కల సీఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఆనాడు టిడ్కో ఇళ్లు ప్రారంభించింది సీఎం చంద్రబాబు అని, ఈనాడు వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. అంతకుముందు టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు మంత్రి సవిత, ఎమ్మెల్యే మాధవీరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఇతర అధికారులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, టిడ్కో గృహ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పీ-4తో వచ్చిన మార్పు ఆనందంగా ఉంది: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): పేదరిక నిర్మూలనలో భాగంగా చేపట్టిన పీ-4 వార్షికోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. 'ఎక్స్' వేదికపై పోస్టు పెడుతూ.. "కార్యక్రమంలో భాగంగా 1.06 లక్షలమంది మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి, 10.97 లక్షలమంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని చేయూతను అందిస్తున్నారు. మంచి ఆలోచనతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 2 లక్షల కుటుంబాలకు సాయం అంది, వారి జీవితాల్లో వచ్చిన మార్పులు ఎంతో సంతృప్తిని కలిగించాయి. మనకున్న దాంట్లో కొంత సమాజానికి తిరిగి ఇవ్వడంలో ఉండే తృప్తి, సంతృప్తి ఎక్కడా లభించదు. మార్గదర్శులుగా ముందుకొచ్చిన వారందరికీ బంగారు కుటుంబాల తరపున కృతజ్ఞతలు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సాంకేతికతే భవిష్యత్తుకు పునాది

**భీమవరంలో 'డ్రోన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర**



భీమవరం (చైతన్యరథం): నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయడం సాధ్యమవుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. భీమవరంలో ఏర్పాటుచేసిన జేడీకే డ్రోన్స్ (దేశంలోనే మొట్టమొదటి డ్రోన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్) ను శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణరాజుతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి డ్రోన్ల తయారీ, వాటి వినియోగం గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నా రు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో డ్రోన్ల పాత్రను ఆయన కొనియాడారు. సాగులో డ్రోన్ల వినియోగం వల్ల అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయని, పురుగు మందుల పిచికారీ వంటి పనుల్లో ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. వరదలు, ఇతర విపత్తుల సమయంలో పడవలు, వాహనాలు వెళ్లలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహారం, మందులు, మంచినీరు అందించవచ్చన్నారు. సాంకేతికతను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారన్నారు. "ఇటీవల విజయవాడ వరదల సమయంలో డ్రోన్ల ద్వారా బాధితులకు సాయం అందించి సాంకేతికత విలువను సీఎం నిరూపించారు. రాష్ట్రంలో ఇప్పటికే డ్రోన్ పాలసీ తీసుకువచ్చాం, కర్నూలులో డ్రోన్ పార్కును కూడా ఏర్పాటు చేశాం." అని మంత్రి రవీంద్ర చెప్పారు. భవిష్యత్తును ముందే ఊహించి, దేశంలోనే తొలి డ్రోన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను భీమవరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డ్రోన్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మారబోతోందని చెప్పడానికి ఈ కేంద్రమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, సాంకేతిక నిపుణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సేవే మార్గం.. పేదరిక నిర్మూలనే లక్ష్యం

- పేదల పెన్నిధి మొగతడకల ఓంప్రకాష్
- పి4లో చేయూత ఇచ్చిన ద్వారకాతిరుమల నేత
- రూ.10లక్షలతో 1,487 కుటుంబాలకు నవ జీవనం




గోపాలపురం (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి4లో భాగంగా ద్వారకా తిరుమల ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకుడు మొగతడకల ఓంప్రకాష్ ఉదారత చాటుకున్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా ఆయన చేసిన విశేష సేవలను గుర్తిస్తూ గోపాలపురం నియోజకవర్గంలో నిర్వహించిన కార్య క్రమంలో పి4 ఉన్నతాధికారులు ఆయన్ను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రంఅందజేశారు. గత ఏడాది కాలంలో 'బంగారు కుటుంబాల' పరిధిలో 1,487 మంది లబ్ధిదారులను ఓం ప్రకాష్ దత్తత తీసుకున్నారు. చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో పేదరిక రహిత సమాజం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు.

***ప్రముఖుల ప్రశంసలు:*** ఈసందర్భంగా అధికారులు,నాయకులు మాట్లాడుతూ ఓంప్రకాష్ సేవలుకేవలం ఒకనియోజకవర్గానికే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సేవాతత్పరులకు ప్రేరణగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలో ప్రతిఒక్కరూ ఇలా ముందుకు వచ్చి పేద కుటుంబాలకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం నా బాధ్యత. ఈ సన్మానం నా బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తులో మరిన్ని కుటుంబాలను ఆదుకుని వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కట్టుబడి ఉంటాను" అని ఓంప్రకాష్ చెప్పారు.

చైతన్యరథం












ముఖ్యమంత్రి
నారా చంద్రబాబునాయుడు
సోమవారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట
నియోజకవర్గం నాయుడుపేట నుంచి రాష్ట్రవ్యాప్తంగా 2.5
లక్షల ఇళ్ల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు.
పేదలకు మలివిడత ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నాయుడుపేటలో
టిడ్కో లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. ముక్కర అంబికా అనే
లబ్ధిదారుకు సొంతింటి వేడుకలో పాల్గొన్నారు. ఆమె కుటుంబ సభ్యులతో చేసుకున్న
సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కొత్తింట్లోకి అడుగుపెట్టిన
శుభసంద్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మరో లబ్ధిదారు షేక్ నూరి
కుటుంబ సభ్యులతో కలిసి వారి సంప్రదాయం ప్రకారం నిర్వహించిన గృహ ప్రవేశంలో
పాల్గొన్నారు. నూరి కుటుంబ సభ్యులతో ప్రార్థనలు చేశారు. కొత్త ఇంటి లబ్దిదారులైన
రెండు కుటుంబాలకు చెందిన సభ్యులకు నూతన వస్త్రాలు బహుకరించి... టిడ్కో
గృహ స్వాధీన పత్రాన్ని అందించారు. ప్రభుత్వం నెరవేర్చిన సొంతింటి
కలతోపాటు... తమ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
పాల్గొనడంతో రెండు కుటుంబాలు సంతోషంలో మునిగితేలాయి.
కార్యక్రమంలో మంత్రులు పార్థసారథి, నారాయణ, అనగాని
సత్యప్రసాద్, ఎమ్మెల్యే విజయశ్రీ, అధికారులు,
నేతలు పాల్గొన్నారు.















# సొంతింటి కల సాకారం చేస్తాం

- గత ఐదేళ్లు రంగులతో పేదలను దగా చేశారు
- కూటమి రాగానే పేదల ఇళ్లు పూర్తి చేసి ఇచ్చాం
- మచిలీపట్నంలో ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పిస్తా
- రుద్రవరం టిడ్కో ఇళ్ల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం (చైతన్యరథం): పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం కోసం కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం రుద్రవరంలో నిర్మించిన జి+3 టిడ్కో ఇళ్లను జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణతో కలిసి అర్హులకు అందించారు. ఇళ్ల సముదాయాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అర్హులకు ఇళ్ల తాళాలు అందజేశారు.

అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. "ఇది నా కల. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను సాకారం చేయాలన్నదే నా లక్ష్యం. నియోజకవర్గంలో ఇంతమందికి ఈరోజు ఇళ్ల పట్టాలు అందించడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులకు అందించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమం కేవలం ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని పేర్కొన్నారు.

"సొంత ఇళ్లు లేక పేదలు పడుతున్న అవస్థల్ని కళ్లారా చూశాను. అద్దె ఇళ్లలో ఉండేవారు ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని పెట్టడానికి యజమానులు ఒప్పుకోక కన్నీళ్లు పెట్టుకున్న ఘటనలు అనేకం చూశాను. సొంతిళ్లు లేక కొంతమంది శ్మశానంలో ఉండేందుకు కూడా సిద్ధపడ్డారు. అప్పుడే అందరి నుంచి అభిప్రాయాలు తెలుసుకుని, దరఖాస్తులు స్వీకరించాను. కోనేరు సెంటర్‌వద్ద ధర్నా చేసి దరఖాస్తులు స్వీకరించాం. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసినా.. మేము రాగానే అమలు చేశాం. కూటమి ప్రభుత్వం రాగానే గోసంఘం వద్ద 864 ఇళ్లు, రుద్రవరంలో 1440 ఇళ్లు అందించాం. గతంలో పునాదులు వేసిన 1800 ఇళ్లను వైసీపీ నాయకులు నిలిపివేశారు. వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తాం" అని మంత్రి ప్రకటించారు.

"ఈ ప్రాంతంలో ప్రధానంగా ఎదురవుతున్న ఎస్టీబీ వ్యవస్థను పునరుద్ధరిస్తాం. ఈ ప్రాంతంలో అంగన్‌వాడీ స్కూల్, కమ్యూనిటీ హాల్, చిన్న షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం. చుట్టూ కంపౌండ్ వాల్ కూడా ఏర్పాటుచేసి అవసరమైన మేరకు సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేస్తాం. ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గారు, మంత్రి నారా లోకేశ్ గారి లక్ష్యం. 2014లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మచిలీపట్నంలో ఆరు వేలకు పైగా ఇళ్లు సాధించుకున్నాం. అత్యుత్తమమైన షీర్ వాల్ టెక్నాలజీని వినియోగించి ఇళ్ల నిర్మాణాలకుశ్రీకారం చుట్టాం. అప్పట్లో 2000 ఇళ్లు మాత్రమే కేటాయిస్తామంటే.. నేను పోరాడి గోసంఘం వద్ద కొంత స్థలం కేటాయించాం. మరికొంత స్థలం రుద్రవరంలో కేటాయించాం. రాష్ట్ర ప్రభుత్వం 6400 ఇళ్లు కేటాయించేలా ఒప్పించి పనులు ప్రారంభించాం. కానీ.. నాడు కొంత మంది వైసీపీ నేతలు ఇక్కడ పనుల్ని అడ్డుకున్నారు. ఆ రోజు నేను ఛాలెంజ్ చేశా.. శంకుస్థాపన మేమే చేశాం. పూర్తి చేసి అందించేది మేమేనన్నాం. తర్వాత ప్రభుత్వం మారిపోవడంతో.. రంగులేసుకుని లబ్ధిదారుల్ని దగా చేశారు" అని మంత్రి కొల్లు వ్యాఖ్యానించారు.

"కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా పని చేస్తున్నాం. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.4000 అందిస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. పెన్షన్ల కోసం ఏటా రూ.35వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందిస్తున్నాం. దివ్యాంగులకు రూ.6000, పూర్తిగా బెడ్ రిడెన్ బాధితులకు రూ.15వేలు అందిస్తున్నాం. తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ అందించాం. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశాం. ఉచితంగా గ్యాస్ సిలిండర్ పథకాన్ని సాకారం చేశాం. అన్న క్యాంటీన్లు తెరిపించి పేదలకు రూ.5కే కడుపునిండా అన్నం పెడుతున్నాం. గుంతలు లేని రోడ్లను సాకారం చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు. 2.62 లక్షల ఇళ్లను పేదలకు అందించారు. మచిలీపట్నంలో 1089ఇళ్లను పేదలకు అందిస్తున్నాం. త్వరలో మిగిలిన వాటిని కూడా అందిస్తాం. కరగ్రహారం వద్ద గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాల పేరుతో హడావుడి చేసి పేదలను దగా చేశారు. గతంలో ఇచ్చిన సెంటు భూమిని గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందించబోతున్నాం. టిడ్కో ఇళ్లకు గతంలో కొంత నిధులు జమ చేసిన వారికి ఇళ్లు ఇవ్వకుండా దగా చేశారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హునికీ న్యాయం చేసే బాధ్యత మేము తీసుకుంటాం" అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపిచంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గా ప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపి సత్యన్నారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షులు స్వామి, రూరల్ పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, నీలం రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ పనుల్లో వేగంపెంచండి

- పీఎం సూర్యఘర్ కనెక్షన్లు వేగవంతం చేయాలి
- నాణ్యమైన సోలార్ ప్యానెల్స్ వాడండి
- గోదావరి పుష్కరాలకు సన్నద్ధం కావాలి
- ఈపిడిసిల్ సమీక్షలో మంత్రి గొట్టిపాటి దిశానిర్దేశం

భీమవరం (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న విద్యుత్ పనుల్లో వేగం పెంచాలని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా పీఎం సూర్యఘర్ కనెక్షన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం భీమవరంలో పర్యటించిన మంత్రి, ఏపీఈపీడీసీఎల్ ఉన్నతాధికారులతో వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వాడలో పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. అదే సమయంలో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటులో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు తెలిపారు. ఈపీడీసీఎల్ పరిధిలో పీఎం కుసుమ్ ద్వారా 220 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో అవసరమైన భూ కేటాయింపుల నిమిత్తం జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.

### వచ్చే సీజన్‌కు పెండింగ్ వ్యవసాయ కనెక్షన్లు పూర్తి

వచ్చే వ్యవసాయ సీజన్‌నాటికి పెండింగ్ వ్యవసాయ కనెక్షన్లు పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటికే 68 శాతం పనులు పూర్తయినట్లు ఎపీఈపీడిసిఎల్ సీఎండీ పృథ్వీతేజ ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. అదేవిధంగా ఈ ఏడాది రైతులకు 11,719 వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు.

### గోదావరి పుష్కరాలకు సన్నద్ధంగా కావాలి

రానున్న గోదావరి పుష్కరాలకు ఈపీడీసీఎల్ అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. పుష్కరాల సమయంలో విద్యుత్ శాఖకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడొద్దని పేర్కొన్నారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గోదావరి పుష్కరాలను జయప్రదం చేయాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఈపి డిసిఎల్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వాళ్లకే క్లారిటీ లేదు!

## అమరావతిపై వైసీపీ నేతలు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి నారాయణ



అమరావతి (చైతన్యరథం): ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై వైసీపీ నేతలకే క్లారిటీలేక..ఎవరికితోచిన అబద్ధాలు వాళ్లు మాట్లాడుతున్నారని పురపాలక మంత్రి నారాయణ ధ్వజమెత్తారు. గత ఎన్నికలలో ప్రజలు ఘోర పరాభవానికి గురిచేసినా.. జగన్ అమరావతిపై విషం చిమ్ముతూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. "అమరావతిపై ఆ పార్టీ నేతలు చేస్తున్న వాఖ్యలే ఇందుకు నిదర్శనం. వాళ్ల నాయకుడు అమరావతి నిర్మాణంలో రివర్ బెడ్‌కు, రివర్ బేసిన్‌కు తేడా తెలియకుండా మాట్లాడాడు. మొన్న సజ్జల అమరావతే రాజధాని అన్నాడు. ఈరోజు ధర్మాన, బొత్స మరో విధంగా స్టేట్మెంట్‌ఇచ్చారు. వాళ్లనాయకులు ఏంమాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదు. రాజధానిపై వైసీపీ నాయకులకు క్లారిటీ లేదు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని రైతులు కోరుతున్నారు. అమరావతిపై సీఎం కేంద్రంతో మాట్లాడారు... అసెంబ్లీలో తీర్మానంచేసి పంపాలని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. తీర్మానం చేసి పంపితే రైతులు ఆనందంగా ఉంటారని శాడిజమ్ చూపిస్తున్నారు. ప్రజ లను కన్ఫ్యూజ్ చేసి ఇంకా రాజకీయం చేయాలనిచూస్తున్నారు. వాళ్ల పార్టీ నాయకుడే రాష్ట్ర రాజధానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు. రాజధాని ఏదోక పార్టీ నాయకుడిగా చెబితే... ప్రజలే నిర్ణయిస్తారు. ఇప్పటికైనా మీ పార్టీ నిర్ణయం ఏంటో చెప్పండి. ఇలాగే చేస్తే 11కాదు..మీ పరిస్థితి సున్నా అవుతుంది. 2014లో అసెంబ్లీ సాక్షిగా అమరావతికి 30వేల ఎకరాలు అవసరమని ప్రకటించారు. అధికారంలోకి రాగానే మాటమార్చి మూడు ముక్కలాట ఆడారు. 58రోజుల్లో 34,400 ఎకరాలిచ్చిన రైతులను కంచెలు వేసి బంధించారు. ఆడవాళ్ళని బూటు కాళ్లతో తన్నించారు. రైతులపై అక్రమకేసులు బనా యించారు. మాది మాటమీద నిలబడే తత్త్వంకాదని వైసీపీ నేతలు మరోసారి నిరూ పించుకొన్నారు. ఇప్పుడు రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుంటే జీర్ణించు కోలేకున్నారు. అందరూ అమరావతి అభివృద్ధిని కాంక్షిస్తున్నారు. ప్రపంచంలో టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతిని నిలబెట్టేందుకు శ్రమిస్తున్నాము. దాన్నిచూసి ఓర్వలేక విషం కక్కుతున్నారు" అంటూ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# పేదలు, మహిళల కళ్లల్లో వెల్లివిరిసిన ఆనందం

- టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల్లో మంత్రి నిమ్మల
- లబ్ధిదారులకు ఇంటి తాళాలతో పాటు చీరలు అందజేత



పాలకొల్లు (చైతన్య రథం): ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో పేదలు, ముఖ్యంగా మహిళల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. పాలకొల్లులో రాష్ట్ర జలవనరుల మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో 2016 టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలు అటహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి. నాగరాణి తదితరులు పాల్గొన్నారు. వేలాది లబ్ధిదారులతో ఎల్ అండ్ టి కాలనీ ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమం ప్రారంభంలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశాల శిలాఫలకాన్ని మంత్రులు శ్రీనివాస్ వర్మ, నిమ్మల రామానాయుడు, కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేసి, చీరలు, పసుపు, కుంకుమ, గాజులు పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి లబ్ధిదారులు కొత్త ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహిస్తూ, టిడ్కో వాసులకు ఇది పండుగరోజన్నారు. 2014-19 మధ్యకాలంలో తెలుగుదేశం ప్రభుత్వం 6140 టిడ్కో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, వాటిలో కొన్నింటిని పూర్తిచేసి, మరికొన్నింటిని 70నుంచి 90శాతం పూర్తి చేసినట్టు తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయకుండా, మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఇప్పటికే పూర్తయిన ఇళ్లను బ్యాంకుల్లో లబ్ధిదారుల పేరుతో తాకట్టుపెట్టి రూ.160 కోట్ల రుణాన్ని మళ్లించారని ఆరోపించారు.

గత పాలనలో ఐదేళ్లపాటు ఈ గృహాలకు కనీసం సిమెంట్ బస్తా కూడా ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో టిడ్కో ఇళ్ల కోసం తాను పెద్దఎత్తున పోరాటం నిర్వహించానని, పోస్ట్‌కార్డు ఉద్యమాలు, నిరాహార దీక్షలు, ఆర్డీవో కార్యాలయాల వరకు పాదయాత్రలు, లబ్ధిదారులతో కలిసి నిరసనలు చేపట్టానని తెలిపారు. అమరావతికి సైకిల్ యాత్ర కూడా నిర్వహించానని గుర్తుచేశారు. ఆ సమయంలో పోలీసులు బలవంతంగా అరెస్టులుచేసి, అనేక పోలీస్ స్టేషన్లకు తరలించడంతోపాటు తనపై సుమారు 25 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాడైన గృహాలు,పూర్తికాని ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. సంబంధిత అధికారులతో ప్రతివారం సమీక్షలు నిర్వహిస్తూ పనులను పురోగతిలో ఉంచుతున్నామని చెప్పారు. ఈరోజు 2,016 టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, మిగిలిన మరో 1,500ఇళ్లను వచ్చే జూలైనాటికి పూర్తిచేసి అందజేస్తామని మంత్రి వెల్లడించారు.

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 164 మంది కూటమి ఎమ్మెల్యేలలో మంత్రి నిమ్మల రామానాయుడు ఎప్పటికీ నెంబర్ వన్ స్థానంలో ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమీక్ష సమావేశంలో తాను పాల్గొన్నానని, ప్రజలతో మమేకమై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా మంత్రి నిమ్మలను అభినందించారని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే నిజమైన ప్రజా నాయకుడు నిమ్మల రామానాయుడు మీ ఎమ్మెల్యేగా ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. మండుటెండలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి, శీతల పానీయాలు, భోజన వసతులు కల్పించడం మంత్రి నిమ్మల ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి మహిళ కల సొంత ఇల్లు అని, అది నేడు సాకారం అయిందన్నారు. ఇందుకు స్థానిక శాసన సభ్యులు, మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కృషి ఎంత చెప్పుకున్న తక్కువే అన్నారు. వారి మెరుగైన పనితీరుతో పాలకొల్లు నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 5,056 టిడ్కో గృహాలను, 536 పీఎంఏవై గృహాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, ఎమ్మార్వో యడ్ల కిషోర్, మున్సిపల్ కమిషనర్ విజయ్‌సారథి, కూటమి నాయకులు బోణం చినబాబు, ఉన్నమట్ల కబర్ధి, పెచ్చెట్టి బాబు, యర్రంశెట్టి పద్మారావు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన రోజారమణి, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడిశెట్టి పెద్దిరాజు, పాముల రజినికుమార్, తుల రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, మహమ్మద్ జానీ, రమేష్ రాజు, కొల్లికొండ ప్రసాద్, అల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

---

### రోడ్డు ప్రమాదాల నివారణకు

## ప్రత్యేక తనిఖీలు

- అధిక లోడ్ తీసుకెళ్లే బస్సులపై కఠిన చర్యలు తప్పవు
- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

తాడేపల్లి (చైతన్యరథం): రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఇష్టానుసారంగా వాణిజ్య సరుకులు తీసుకెళ్తున్న, అధిక లోడుతో నడుస్తున్న ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 976 బస్సులను తనిఖీ చేయగ సరైన పత్రాలు లేని 193 బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానా విధించినట్టు తెలిపారు. రాష్ట్రంలోని టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టులు కలిపి మొత్తం 16 పాయింట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తన ఆదేశాలతో అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగిస్తున్నా రని వెల్లడించారు. భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.



---

## విజయనగరం జిల్లాలో హోంమంత్రి అనిత పర్యటన

- సబ్ జైల్, రూరల్ పోలీస్ స్టేషన్ మంత్రి ఆకస్మిక తనిఖీ
- రికార్డులను పరిశీలించిన మంత్రి అనిత
- అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి





విజయనగరం (చైతన్య రథం): విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా హోంమంత్రి అనిత స్థానిక సబ్ జైలు, రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులో రికార్డులను పరిశీలించి, ఖైదీలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలను మంత్రి అనిత స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు, సీసీ కెమెరాల పనితీరు, మహిళా భద్రత కోసం పనిచేస్తున్న 'శక్తి టీమ్స్' పనితీరుపై సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ పర్యటనలో మంత్రి అనితతో పాటు విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎస్పీ దామోదర్ పాల్గొన్నారు.

---

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా వేటుకూరి సూర్యనారాయణరాజు

### ఆయనతోపాటు ఆరుగురు సభ్యుల ప్రమాణస్వీకారం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నూతన చైర్మన్‌గా వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు, సభ్యులుగా కేజీ వెంకట పద్మలత, డాక్టర్ ధోని శ్రీనివాస్‌మూర్తి, ఉండవల్లి గాంధీబాబు, చల్లా మధుసూదనరావు, మందాల గంగ సూర్య నారాయణ, పి.నాగమానస సోమవారం రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సెక్రటరీ ఉమాదేవి సమక్షంలో వారంతా బాధ్యతలు చేపట్టారు. నూతన కార్యవర్గానికి సెక్రటరీ, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా పనిచేస్తామని తెలిపారు. సభ్యులు సమన్వయంతో బాలలహక్కుల పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అధికారుల సమన్వయంతో చైల్డ్ ఫ్రెండ్లీ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్‌ని నిలుపుతామన్నారు. బాలల హక్కులకు భంగం వాటిల్లితే తక్షణమే కమిషన్ దృష్టికి తీసుకు రావాలని ప్రజలను చైర్ పర్సన్, సభ్యులు కోరారు.

# పేదల సొంతింటి కలకు కూటమి సర్కారు భరోసా

- పట్టణాల్లో 2, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల స్థలం
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ.లక్ష వరకు అదనపు సాయం
- నాణ్యతతో కూడిన గృహ నిర్మాణమే మా లక్ష్యం
- టిడ్కో ఇళ్ల పత్రాలు పంపిణీ చేసిన విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ శ్రీబాల వీరాంజనేయస్వామి



గాజువాక (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని, 2029 నాటికి ఆ కలను సాకారం చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. సోమవారం గాజువాక నియోజకవర్గ పరిధిలోని తలారివానిపాలెంలో జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమంలో మంత్రి పాల్గొని, లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల తాళాలు, పత్రాలను అందజేశారు.

సొంతింటి లక్ష్యం: 2029 నాటికి రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. పేదల ఇళ్ల నిర్మాణం కోసం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం కేటాయిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఇళ్ల నిర్మాణానికి అదనంగా రూ.50వేల నుంచి రూ. లక్ష వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం.

విశాఖ జిల్లాలో ఐదు లే–అవుట్లలో పూర్తయిన 3,600 ఇళ్లను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు.

"జగన్ విలాసవంతంగా ఊరికో ప్యాలెస్ కట్టుకున్నారు కానీ, పేదలకు మాత్రం చెరువులు, స్మశానాల్లో సెంటు స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు" అని మంత్రి మండిపడ్డారు. గతంలో నిలిచిపోయిన గృహ నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక వేగవంతం చేసిందని, నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు.

కేవలం గృహ నిర్మాణమే కాకుండా విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో కూడా ప్రభుత్వం గణనీయమైన అభివృద్ధి సాధిస్తోంద న్నారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు ఆర్థిక సాయం, దివ్యాంగులకు భరోసా కల్పిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో గాజువాక, విశాఖ ఉత్తర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే
# సీఎం చంద్రబాబు ధ్యేయం



- దాతల భాగస్వామ్యంతోనే 'బంగారు కుటుంబాలు' సాధ్యం
- మదనపల్లెలో సందడిగా 'పి4' కార్యక్రమం
- మార్గదర్శకులకు అభినందన పత్రాలు అందజేసిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

మదనపల్లె (చైతన్యరథం): రాష్ట్రంలో 2024 నాటికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మదనపల్లెలో సోమవారం నిర్వహించిన పి4 కార్యక్రమంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ చల్లా కల్యాణి, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలతో కలిసి మంత్రి పాల్గొన్నారు.

దాతలకు గౌరవం: పి4 కార్యక్రమంలో భాగస్వాములై పేద కుటుంబాలకు అండగా నిలిచిన దాతలకు (మార్గదర్శకులకు) మంత్రి, కలెక్టర్ కలిసి అభినందన పత్రాల అందజేశారు. అనంతరం తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి పి4 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని మంత్రి, అధికారులు వర్చువల్ విధానంలో తిలకించారు.

అన్నమయ్య జిల్లా జిల్లావ్యాప్తంగా 61,794 పేద కుటుంబా లను గుర్తించగా, ఇప్పటికే 30,972 కుటుంబాలను దాతలు దత్తత తీసుకోవడం విశేషం.

### మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

విప్లవాత్మక మార్పునకు నాంది: పి4 అమలు చేయడం ప్రాక్టికల్‌గా ఎంతో కష్టతరమైనప్పటికీ, పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి ముందడుగు వేస్తున్నారు. ఈ పథకం ద్వారా సమాజంలో అట్టడుగు వర్గాల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి.

దాతల భాగస్వామ్యం అభినందనీయం: "సమాజంలోని పేద కుటుంబాలను ఆదుకునేందుకు చాలా మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామం. పక్కనున్న కుటుంబం పేదరికం నుంచి బయటపడాలని కోరుకోవడమే నిజమైన సామాజిక బాధ్యత. నేడు మార్గదర్శకులుగా మారి 'బంగారు కుటుంబాల'కు చేయూతనిస్తున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు."

### బాధ్యతాయుతమైన పర్యవేక్షణ:

"మార్గదర్శకుల పాత్ర కేవలం ఆర్థిక సాయానికే పరిమితం కాకూడదు. తాము ఇస్తున్న సాయాన్ని ఆ కుటుంబాలు ఎలా వినియోగించుకుంటున్నాయి? వారి అభివృద్ధి ఎలా ఉంది? అనేది నిరంతరం పర్యవేక్షించాలి. భారీ స్థాయిలో జరుగుతున్న ఇలాంటి కార్యక్రమాల్లో నిధులు దుర్వినియోగం కాకుండా మార్గదర్శకులు అప్రమత్తంగా ఉండాలి."

### పేదరికం నుంచి ఎదుగుదల:

"ఒకరు పది మందికి సాయం అందిస్తే, ఆ సాయం పొందిన వారు భవిష్యత్తులో మరికొందరికి చేయూతనిచ్చే స్థాయికి ఎదుగుతారు. సమ సమాజ నిర్మాణానికి ఇదొక గొప్ప వేదిక."

## సంతానోత్పత్తి రేటు పెంచడమే లక్ష్యంగా
# ప్రభుత్వం కొత్త విధానం

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి(చైతన్యరథం):ఆంధ్రప్రదేశ్‌లో సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా పడిపోతోందని, దీనివల్ల భవిష్యత్తులో రాష్ట్రం'పాపులేషన్ టైమ్ బాంబ్'గా మారి తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. రాష్ట్రం వృద్ధాప్యం వైపు వేగంగా వెళ్తోందని, దీనిని అడ్డుకుని,ఆరోగ్యకరమైన యువశక్తితో కూడిన 'స్వర్ణాంధ్ర'సాధించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. జనాభా స్థిరీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రూపొందించిన నూతన విధానపత్రాన్ని ఆయన వివరించారు.



***ముఖ్య అంశాలు:*** పడిపోతున్న సంతానోత్పత్తి: జనాభా స్థిరీకరణకు 2.10 రేటు అవసరం కాగా ప్రస్తుతం రాష్ట్రంలో ఇది 1.50కి పడిపోయింది.

***వృద్ధుల జనాభా పెరుగుదల:*** 2011లో 14ఏళ్లలోపు పిల్లలు 25% ఉండగా, 2036 నాటికి అది 15%కి తగ్గుతుంది. అదే సమయంలో 60 ఏళ్లు దాటిన వారి సంఖ్య 10% నుంచి 19%కి (2036 నాటికి) పెరుగుతుంది.

***తగ్గుతున్న యువశక్తి:*** 2040 నాటికి 'పాపులేషన్ డివిడెండ్' (యువశక్తి ప్రయోజనం) మాయమై, రాష్ట్రం ఆర్థికంగా భారం ఎదుర్కోవాల్సి వస్తుంది.

జనాభా స్థిరీకరణకు '5 మూలస్తంభాలు': నూతన విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ఐదు ప్రధానాంశాలను ప్రాతిపదికగా తీసుకుంది

మాతృత్వం: ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనివ్వడం మహిళల హక్కుగా గుర్తిస్తూ 12 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న వంధ్యత్వ సమస్యకు ఉచిత సేవలు అందించడం. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల లక్ష్యాన్ని 70% నుంచి 50%కి తగ్గించడం.

***సంజీవని:*** ప్రతి పౌరుడికీ హెల్త్ రికార్డు తయారుచేసి నిరంతర పర్యవేక్షణ ద్వారా అన్ని జీవన దశల్లో ఆరోగ్య భద్రత కల్పించడం.

***శక్తి:*** మహిళా సాధికారతకు బలమైన పునాదులు వేయడం.

క్షేమ: వృద్ధాప్యంలో సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడం. ముఖ్యంగా మానసిక ఆరోగ్య సమస్యల పరిష్కారంపై దృష్టి.

***నైపుణ్యం:*** ప్రతి దశలో అవసరమైన నైపుణ్యాలను పెంపొం దిస్తూ ఆత్మగౌరవంతో జీవించేలా ప్రజలను సిద్ధం చేయడం.

***మహిళా సాధికారతే కీలకం:*** మహిళలు ఆర్థిక వృద్ధిలో భాగస్వాములు కావాలని, వారి పని భాగస్వామ్యాన్ని ప్రస్తుతం ఉన్న దానికంటే 25% పెంచి 60%కి చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు మంత్రి తెలిపారు. దీనివల్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి 15% పెరుగుతుందని అంచనా. ఇందుకోసం పని వేళల్లో వెసులుబాటు, శిశు సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం వంటి అంశాలను ప్రోత్సహిస్తారు.

***ప్రజల ముందుకు చర్చా పత్రం:*** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టితో రూపొందించిన ఈ సమగ్ర ప్రణాళికపై ప్రజలు, మీడియా, ఇతర భాగస్వాములు విస్తృతంగా చర్చించాలని మంత్రి కోరారు. త్వరలోనే ఈ విధాన పత్రాన్ని ప్రజల ముందుకు తీసుకొస్తామని వెల్లడించారు.

# ప్రభుత్వ వైద్య విద్యార్థుల పరిశోధనలు, క్రీడలకు ప్రోత్సాహం

- **అల్లోపతితో పాటు ఆయుష్, డెంటల్, ఫిజియోథెరపీ, అలైడ్ సైన్సెస్ కోర్సులకు వర్తింపు**
- **విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫ్యాకల్టీకి రీసెర్చ్ గ్రాంట్ పెంపు**
- **వర్సిటీ కేంద్రంగా ఏఐ బేస్డ్ డిసీజ్ మోడలింగ్ అండ్ డెసిషన్ సెంటర్ ఏర్పాటు**
- **ఈ-రిసోర్స్ ద్వారా 24 గంటలపాటు విద్యార్థులకు పరిశోధన సమాచారం**
- **పూర్వ వైద్య విద్యార్థుల అసోసియేషన్లను ఒకే తాటిపై తెచ్చేందుకు కృషి**
- **వైద్య విద్యలో ప్రమాణాల పెంపు, వినూత్న కార్యక్రమాలకు మరిన్ని నిధులు**
- **ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉప కులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్**



ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పరిశోధనలు, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నామని, దీనివల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు విద్యాపరంగా అభివృద్ధి సాధించేందుకు దోహదపడతాయని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పుల్లల చంద్రశేఖర్ వెల్లడించారు. స్థానిక విశ్వవిద్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనవర్శిటీని డిజిటల్ దిశగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య విద్యలో ప్రమాణాల పెంపునకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ తీసుకుంటున్న చర్యలకు కొనసాగింపుగా విశ్వవిద్యాలయం తరపున కూడా కొత్త నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. వ్యాధుల నిరోధ చర్యల్లో విశ్వవిద్యాలయం భాగస్వామ్యం కాబోతుందన్నారు. ఇందులో భాగంగా ఏఐ బేస్డ్ డిసీజ్ మోడలింగ్ అండ్ డెసిషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ అధ్యక్షతన ఈ నెల 17న విశ్వవిద్యాలయంలో 244వ పాలకవర్గ సమావేశం జరిగిందన్నారు. కేవలం అల్లోపతి వైద్యంలో మాత్రమే కాకుండా ఆయుష్ డెంటల్, నర్సింగ్, ఫిజియోథె రపీ, ఎలైడ్ సైన్సెస్ (పారా మెడికల్), ఇతర వైద్య కోర్సుల్లో చదివే విద్యార్థులు, బోధకులు (ఫ్యాకల్టీ) పరిశోధనలవైపు దృష్టిపెట్టేలా, క్రీడలను ప్రోత్సహించేలా, పూర్వ వైద్య విద్యార్థుల సహకారాన్ని పొందేందుకు వీలుగా నిర్ణయాలు జరిగాయన్నారు. వీటిని కార్యాచరణలోకి తెచ్చేందుకు ఏటా రూ.22.13 కోట్ల వ్యయమవుతుందన్నారు. తాజాగా తీసుకున్న నిర్ణయాలు మూడేళ్ల పాటు కొనసాగుతాయని, తదుపరి పునః పరిశీలనచేసి, నాటి అవసరాలకు తగ్గట్లు చర్యలు తీసుకుంటామని వివరించారు. అమరావతి పరిధిలో విశ్వవిద్యాలయంకోసం దాదాపు 25 ఎకరాల స్థలం కేటాయించాలని చేసిన విజ్ఞప్తిని సీఆర్డీఏ చురుగ్గా పరిశీలిశీచిందన్నారు. వైదిక కళాశాలల్లో జరిగే పరీక్షలు తీరును విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వెబ్ కెమెరాల సహాయంతో కచ్చితంగా పరిశీలిస్తున్నామన్నారు.

### వెయ్యి మంది పరిశోధన విద్యార్థులకు రూ.30వేల చొప్పున ఉపకార వేతనం

పరిశోధనలపట్ల విద్యార్థులు మొగ్గుచూపేలా ప్రతిఏటా కనీసం వెయ్యి మందికి ఉపకార వేతనం కింద ఆరు నెలల పాటు రూ.5వేల చొప్పున రూ.30 వేలు ఇస్తామన్నారు. ప్రస్తుత విధానంలో ప్రతిఏటా యూజీ మెడికల్ విద్యార్థులకు మాత్రమే పరిశోధనల నిమిత్తం నెలకు ఐదువేల చొప్పున 500 మందికి రెండునెలలకు కలిపి రూ.10వేలు మాత్రమే ఇస్తున్నామని, కొత్తగా తీసుకున్న నిర్ణయం ప్రకారం పరిశోధన వ్యవధి కాలాన్ని ఆరునెలలకు పొడిగించామని చెప్పారు. 'విద్యార్థుల సంఖ్యను కూడా పెంచాం. మూడేళ్లకు కలిపి 3వేల మంది విద్యార్థులు స్వల్పకాలిక పరిశోధనలు చేస్తారు. అల్లోపతితోపాటు ఆయుష్ పారామెడికల్, ఇతర కోర్సుల్లో చదివే వారిని కూడా ప్రోత్సహిస్తాం' అని చెప్పారు.

### ఫ్యాకల్టీనీ ప్రోత్సహించేందుకు రీసెర్చ్ గ్రాంటు

ప్రస్తుతం అల్లోపతి, డెంటల్ ఫ్యాకల్టీలో ఎవరైనా పరిశోధనలు చేస్తే ప్రస్తుతం 25 మందికి మాత్రమే రూ.2 లక్షల (ఒక్కొక్కరికి) చొప్పున రూ.50 లక్షల వరకు ప్రతి ఏడాది(రీసెర్చ్ గ్రాంటు) విశ్వవిద్యాలయం ఇస్తోందన్నారు. అల్లోపతి, డెంటల్ విద్యలో మాత్రమే కాకుండా ఆయుర్వేద, యునాని, నేచురోపతి, హోమియోపతి (ఆయుష్) బోధకులకు కూడా రీసెర్చ్ గ్రాంటు సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీంతో పరిశోధకుల సంఖ్య 25 నుంచి ఏకంగా 200కు పెరిగిందని, ఒక్కొక్కరికి రూ.2లక్షల నుంచి రూ.5 లక్షల మధ్య పరిశోధన పత్రం ప్రాధాన్యత అనుసరించి ఇస్తామన్నారు.

### పూర్వ వైద్య విద్యార్థుల అసోసియేషన్లకు వారధిగా విశ్వవిద్యాలయం

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చదివి ఎక్కడెక్కడో ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ వైద్య విద్యార్థుల వివరాలు సేకరించి, వారితో సంప్రదింపులు జరిపి సమావేశాలు నిర్వహించి కళాశాలల అభివృద్ధికి సహకరించేలా ప్రోత్సహించేందుకు రూ.10లక్షల చొప్పున మూడేళ్లపాటు ప్రతి కళాశాలకు విశ్వవిద్యాలయం ఇస్తుంది. ప్రస్తుతం కళాశాలల వారీగా రకరకాల స్పెషాల్టీలు, అందరూ కలిసి పూర్వ వైద్య విద్యార్థుల అసోసియేషన్లు నడుపుతున్నారు. కళాశాలల వారీగానే కాకుండా అన్ని అసోసియేషన్లను ఒక తాటిపైకి తీసుకొస్తారు, తద్వారా కళాశాలల వారీగా, స్పెషాల్టీల వారీగా సలహాలు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలు ఏర్పడేందుకు వీలుగా విశ్వవిద్యాలయం వారధిగా ఉంటుందన్నారు.

### క్రీడల నిర్వహణకు ఏటా రూ.10 లక్షలు

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో క్రీడల నిర్వహణ, మైదానాల అభివృద్ధి కోసం ప్రతి కళాశాలకు రూ.10 లక్షల చొప్పున ప్రతి ఏటా ఇస్తారని వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్ తెలిపారు. వైద్య విద్యార్థులకు బోధనతోపాటు మానసికోల్లాసాన్ని కలిగించేలా క్రీడలు, ఇతర పోటీల నిర్వహణకు ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు. దీనివల్ల ప్రతి ఏడాది రూ.170 కోట్ల వరకు వ్యయమవుతుంది. ప్రస్తుతం చీడల పోటీలు, ఆటలకు ఉన్న ప్రాధాన్యం పెరగాల్సి ఉంది నిధులు ఇవ్వడం ద్వారా క్రీడలవైపు విద్యార్థులను దృష్టిపెట్టేందుకు వీలవుతుందన్నారు.

### వర్శిటీ కేంద్రంగా ఏఐ బేస్డ్ డిసీజ్ మోడలింగ్, డెసిషన్ సెంటర్

రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను సాంకేతికత ఆధారంగా మరింత బలోపేతం చేసేందుకు ఏఐ ఆధారిత డిసీజ్ మోడలింగ్, డెసిషన్ సెంటర్ (డీఎండీసీ) విశ్వవిద్యాలయంలో ఏర్పనుందని వర్శిటీ రీసెర్చ్-డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.లక్ష్మీ సూర్యప్రభ తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ వ్యూహాతక భాగస్వామ్యం, ఏఐ సాయంతో రాష్ట్రంలో వ్యాధుల ముందస్తు అంచనా, నివారణ, తక్షణ చర్యలు తీసుకునేలా ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. తొలి ఏడాది ఇందుకు రూ.5.73 కోట్ల వరకు వ్యయమవుతుందన్నారు. ఆ తర్వాత నుంచి రూ.3.7 కోట్ల వరకు ప్రతి ఏడాది ఖర్చు అవుతుంది. సింగపూర్‌లోని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ అనుబంధంగా ఉన్న పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు (సాస్వీ హక్ స్కూలు ఆఫ్ పబ్లిక్ హెల్త్)తో విశ్వవిద్యాలయం ఒప్పందం చేసుకుంటుందన్నారు. దీనివల్ల డిసీజ్ మోడలింగ్-డెసిషన్ సెంటర్ ద్వారా ఎటువంటి కార్యకలపాలు నిర్వహించాలి, ప్రస్తుత పరిస్థితులు ఏమిటి, వైద్య ఆరోగ్య శాఖ అవసరాలు ఏమిటి, ఎటువంటి చర్యలు తీసుకుంటే భవిషత్తులో వ్యాధులు పెరగకుండా చర్యలు తీసుకోవడానికి వీలుంటుంది అన్న వాటిపై సింగపూర్ వైద్య సంస్థ సలహాలు, సూచనలు ఇస్తుందన్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడతాయని తెలిపారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మిల్లర్లూ.. సహకరించండి

- **రైతుకు మేలు చేయడమే మీ బాధ్యత**
- **పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల**

నెల్లూరు (చైతన్య రథం): రైస్ మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించి రైతులతో సత్సంబంధాలు ఏర్పరచుకొని తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో రైస్ మిల్లర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ట్రాన్స్పోర్ట్, గన్ని బ్యాగ్స్, ఇతర సమస్యలను అధిగమించి అవసరమైన చర్యలు చేపట్టేలా పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రైతులనుంచి ధాన్యం సేకరించిన 24 గంటలలోనే నగదు జమ చేయడం జరుగుతుందని వివరించారు. నెల్లూరు జిల్లాలో ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్టు చెప్పారు. జిల్లాలో సుమారు 170 వరకు ధాన్యం సేకరణ కేంద్రాలు పెట్టామన్నారు. మార్చి 31లోపల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. ఆదర్శ రైతు మిల్లర్లు ధాన్య సేకరణ విషయంలో సహకారం పెంచాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, 22 శాతం వరకు తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే పరిస్థితి రాకూడదన్నారు. రైతులకు మేలు చేయడమే ముఖ్య ఉద్దేశంగా ఉండాలన్నారు.

దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల విషయాన్ని ప్రత్యేకంగా చూడాలన్నారు. బ్యాంకు గ్యారంటీ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఆరు లక్షలు ఎకరాల్లో పంట సాగు చేశారన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా బెంగాల్ గ్రామ్ జోవర్ తదితరాలను కొనుగోలు చేసే రకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గన్ని బ్యాగులు కొరత ట్రాన్స్పోర్టేషన్ తదితర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు ఆదాయ పంటలవైపు ముగ్గు చూపాలని మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ రవాణా వ్యవస్థలు జిపిఎస్ విషయమై సమస్యలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, 22 శాతంలోపు తేమ ఉన్నా కొనుగోలు చేస్తున్నామన్నారు. బ్యాంకు గ్యారంటీలను 1:3 నిష్పత్తిలో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యంగా రైతులు గన్ని బ్యాగులు విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని, రైస్ మిల్లర్లు ఇష్టమైతేనే బ్యాగులు అందిస్తున్నారని అంతేకాకుండా చిన్న బ్యాగుల సరఫరా అరికట్టవలసిన అవసరం ఉందన్నారు. అన్లోడింగ్ సమయంలో జాప్య నివారణ అవసరం అన్నారు. రైతుల విషయాన్ని ప్రత్యేకంగా చూడాలని బ్యాంకు గ్యారంటీ విషయాన్ని పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే కూటమి లక్ష్యం

## పీ-4 వార్షికోత్సవంలో దేవాదాయ మంత్రి ఆనం

ఆత్మకూరు (చైతన్య రథం): పేదవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రం మొత్తంమీద రూ.1814.71 కోట్లతో 3000 పనులను రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ప్రత్యేక కృషితో ప్రధాని నరేంద్ర మోడీ మళ్లీ మన రాష్ట్రానికి జల్‌జీవన్ మిషన్ ద్వారా నేడు కోట్లాది రూపాయలు నిధులు కేటాయించడం శుభ పరిణామమన్నారు. నెల్లూరు జిల్లాకు 197 తాగునీటి పనులకు 103 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో నిర్వహించిన పీ-4 వార్షికోత్సవంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి తనయ ఆనం లీలా కైవల్యారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మంత్రి ఆనం



మాట్లాడుతూ.. "ఆత్మకూరు నియోజకవర్గంలో 36 పనులకు 13.43 కోట్లు మంజూరయ్యాయి. ఈరోజు తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో పేదలకు సీఎం చంద్రబాబు నాయుడు టిడ్కో గృహాలను అందించారు. తిరుపతి నగరంలో పి4 కార్యక్రమాన్ని నిర్వహించడం పేదలంటే ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాలను చేయిపట్టుకుని నడిపించాలనే లక్ష్యంగా పి4 కార్యక్రమాన్ని చంద్రబాబు ఏడాదిగా విజయవంతంగా అమలు చేస్తున్నారు. పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను, యువతను ప్రగతి పథంలో నడిపించేందుకు మార్గదర్శిలను ప్రోత్సహిస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా చేపట్టిన పి4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. లక్షలాది పేద కుటుంబాలు పేదరికం నుంచి బయట పడుతున్నాయి. పేదలకు కనీస సౌకర్యాలు ఉండాలని లక్ష్యంతో పెద్ద ఎత్తున ఇళ్లను నిర్మించి ఇస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 14532 బంగారు కుటుంబాలను సర్వే చేసి, పేదరికంలో అట్టడుగున ఉన్న 3373 కుటుంబాలను గుర్తించి, వారికి తోడుగా నిలిచేందుకు 729 మంది మార్గదర్శిలు ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై, ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 1,19,827 కుటుంబాలను ఎంపికచేసి.. ఆ కుటుంబాల పేదరికంనుంచి బయటపడేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ కార్యక్రమానికి ఉన్నతంగా స్థిరపడిన మార్గదర్శిలు కూడా ముందుకొచ్చి పేద కుటుంబాలు దత్తత తీసుకోవడం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినవంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పి4 కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుంది. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 1056 టిడ్కో గృహాలను ఇప్పటికే నిర్మించి ఇవ్వగా, 952 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించడం జరిగింది. ఆత్మకూరు టిడ్కో కాలనీలో 34 లక్షలతో చేపట్టిన రామాలయం కూడా మరో 20 రోజుల్లో నిర్మాణం పూర్తి చేసి మహా కుంభాభిషేక పూజలతో రామాలయాన్ని ప్రారంభిస్తాం. మన నెల్లూరు జిల్లాకు 197 తాగునీటి పనులకు 103 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఆత్మకూరు నియోజకవర్గంలో 36 పనులకు 13.43 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు మొదలుపెట్టి గ్రామాల్లోని ప్రతి ఇంటికి జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీటిని అందిస్తాం. రాష్ట్రంలో పేదలకు అన్ని విధాలా మేలు చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయవంతంగా పనిచేస్తుంది" అని మంత్రి ఆనం పేర్కొన్నారు.

# ప్రజా రాజధానిపై పగబట్టిన జగన్ సైకో ముఠా

## మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు

మంగళగిరి (చైతన్యరథం): రాజధాని అమరావతి విషయంలో వైసీపీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాద్ రావు తీరును మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో పెద్దలు చెప్పినట్టు "దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు" ఉంది వీరి ప్రెస్‌మీట్ వ్యవహారం అని ఆయన ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

'రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానం రోజున అసెంబ్లీకి రమ్మంటే రాని వీరు, ఇప్పుడు బయట కూర్చుని మాట్లాడటం హాస్యాస్పదం. అసెంబ్లీలో మాట్లాడితే అది రికార్డుల్లో ఉంటుంది, ప్రజల గొంతుక అవుతుంది. కానీ 11 మంది ఉన్నామని భయపడి పారిపోయి, ఇప్పుడు సొంత మైకుల్లో మాట్లాడుకుంటే అది ప్రజల వాయిస్ ఎలా అవుతుంది? నాలుగు కోట్ల మంది ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చట్టసభల్లో చేసే తీర్మానాన్ని గౌరవించాలని రాజ్యాంగం చెబుతోంది. ఇంత చిన్న లాజిక్‌ను సీనియర్లైన బొత్స, ధర్మాన ఎలా మర్చిపోయారు? ఆనాడు కౌన్సిల్ రద్దు చేయాలని మీరు తీర్మానం చేసినప్పుడు ఏ ప్రజలు కోరుకున్నారని చేశారు. అప్పుడు గుర్తుకు రాని ప్రజా నిర్ణయం ఇప్పుడే గుర్తొచ్చిందా? అమరావతిపై గతంలో మీరు వేసిన కులం ముద్ర, భూములు మునిగిపోతాయన్న ప్రచారం, గ్రాఫిక్స్ అన్న మాటలు.. అన్నీ అబద్ధాలని కాలం నిరూపించింది. రాజధానిని మార్చడానికి మీరు చెప్పిన ఒక్క కారణం కూడా నిలబడలేదు. అమరావతిని శ్మశానం అని అవహేళన చేసిన మీరు, అదే అసెంబ్లీలో కూర్చొని మూడు రాజధానుల తీర్మానం ఎలా చేశారు? దెయ్యాలు చేసిన తీర్మానమా అది? లేక దేవతలు చేసిన తీర్మానమా?' అన్నారు.

'రాజధానిని మార్చాలంటే బలమైన కారణం ఉండాలి. ఔరంగజేబు రాజధాని మార్చి ప్రజలను, సైన్యాన్ని ఇబ్బంది పెట్టి చివరకు విఫలమయ్యాడు. బ్రిటిష్ వారు కలకత్తా నుంచి ఢిల్లీకి మారడానికి పరిపాలనా సౌలభ్యం, భద్రత వంటి బలమైన కారణాలు ఉన్నాయి. కానీ ఒకసారి మారిన తర్వాత 1911 నుంచి నేటికీ ఢిల్లీయే రాజధానిగా కొనసాగుతోంది. లోడీ వంశంలో అత్యంత శక్తివంతుడైన సికిందర్ లోడీ రాజధానిని ఢిల్లీ నుండి ఆగ్రాకు మార్చాడు. ఇది అప్పట్లో ఒక సంచలన నిర్ణయం. అయితే దానికి బలమైన కారణాలున్నాయి. 1911 నుంచి నేటి వరకు ఢిల్లీని ఎవరైనా మార్చారా? మీరు ఆంధ్రప్రదేశ్‌కు రాజులు కాదు, ఇది ప్రజాస్వామ్యం. మీ ఇష్టం వచ్చినట్లు చేయడానికి కుదరదు. రాష్ట్రంలో డబ్బు లేదు అందుకే మూడు



రాజధానులు అన్నాము అని చెప్పే మీరు, రుషికొండ మీద రూ.600 కోట్లతో ప్యాలెస్ ఎలా కట్టారు? కనీసం ఒక్క పూట కూడా ఉండలేని ఆ భవనం కోసం ప్రజల సొమ్ము ఎందుకు తగలేశారు? రాజధాని విషయంలో వైసీపీ ఇప్పటికైనా స్పష్టమైన వైఖరి చెప్పాలి. పార్టీలో చర్చించి చెప్తామంటూ గోడ మీద పిల్లి వాటం ప్రదర్శించడం మీ రాజకీయ అపరిపక్వతకు నిదర్శనం. అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని మీరు స్వాగతిస్తున్నారో లేదో ప్రజలకు సూటిగా చెప్పండి.

### ఇష్టం వచ్చినట్టు రాజధానులు మార్చే రోజులు పోయాయి

అమరావతికి లక్ష కోట్లు అవుతాయని భయపెడుతున్నారు. పక్కనే ఉన్న హైదరాబాద్ విలువ ట్రిలియన్ డాలర్లు ఉంటుంది. అక్కడ ఒక అసెంబ్లీ కడితేనే రూ.700 కోట్లు అయ్యింది. అన్ని వసతులు ఉన్న చోటే అంత ఖర్చయితే, సున్నా నుంచి నిర్మించే రాజధానికి రోడ్లు, డ్రైనేజీ, కరెంట్ వంటి మౌలిక సదుపాయాల కోసం ఖర్చు అవ్వదా? అది రాష్ట్రం మీద భారం కాదు, ఒక ఆస్తి సృష్టి. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమకూర్చుకుంటుంది. అవసరమైనప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అప్పు ఇచ్చి మరీ తిరిగి తీసుకునే వెసులుబాటు ఉంది. గతంలో లోడీ, ఔరంగజేబు, తుగ్లక్ చేసినట్లుగా ఇష్టం వచ్చినట్లు రాజధానులు మార్చే రోజులు పోయాయి. అందుకే భవిష్యత్తులో ఏ సైకో వచ్చినా మార్చడానికి వీల్లేకుండా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నాం. మేము కొత్తగా రాజధానిని నిర్ణయించడం లేదు, ఉన్న దానికి రక్షణ కల్పిస్తున్నాం.

చంద్రబాబునాయుడు మనవడు రేపు పెద్దయ్యాక 'మా తాత అద్భుతమైన రాజధాని కట్టాడు' అని గర్వంగా చెప్పుకుంటాడు. మరి మీ మనవళ్లు ఏమనుకోవాలి? 'మా తాత ఈ రాజధానిని శ్మశానం అన్నాడు.. మా తాతకు బుద్రలేదు' అని మీ మనవళ్లే మిమ్మల్ని తిట్టుకునే పరిస్థితి తెచ్చుకోకండి. మీరు కాకపోయినా మీ వారసులు ఈ రాష్ట్రంలోనే ఉండాలి కదా. కౌన్సిల్ రద్దు చేయాలని మీరు తీర్మానం చేసినప్పుడు ప్రజల దగ్గరకు వెళ్లారా? మీకు ఉన్న మెజార్టీనే ప్రాతిపదికగా తీసుకున్నారు కదా. ఇప్పుడు కూటమికి అంతకంటే ఎక్కువ అంటే 164 సీట్ల భారీ మెజార్టీ ఉంది. ఇదే ప్రజల ఆమోదం. రాజ్యాంగం చదువుకుంటే ఈ విషయం మీకు అర్థమవుతుంది. మీ నాయకుడు చెప్పాడని కుక్కను పిల్లి అని, పిల్లిని కుక్క అని వాదించడం మానుకోండి. మీ నాయకుడు సైకో కాబట్టి ప్రజావేదికను కూల్చాడు.

మీరు అమరావతిని శ్మశానం అని ఏడ్చారు. కానీ 2027 నాటికి అమరావతి రూపురేఖలు చూసి మీరే పశ్చాత్తాపపడే రోజు వస్తుంది. అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది భవిష్యత్ తరాల ఆస్తి. చంద్రబాబు గారి పథకాల్లో లోపాలు ఉంటే వేలెత్తి చూపండి, స్కామ్‌లు ఉంటే నిరూపించండి.. అంతే తప్ప రాష్ట్ర ప్రయోజనాల మీద పడి ఏడవకండి. కేవలం బటన్ నొక్కి పదివేలు ఇస్తే సరిపోదు. భావి తరాలకు ఒక రాజధానిని ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. రాజధాని అంటే రాష్ట్రానికి ఒక అందమైన చిరునామాలా ఉండాలి. కానీ మీరు దాన్ని ఒక రాజకీయ ఫుట్‌బాల్‌లా మార్చేశారు. మీకు కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు ఉంది, చట్టసభల్లోకి వచ్చి మీ అభిప్రాయం చెప్పండి. అంతేకానీ బయట కూర్చొని 'రాజధానిని మార్చే హక్కు ఉండాలి' అని పదే పదే అనడం ఏంటి? ఎన్నిసార్లు మారుస్తారు రాజధానిని? 1911 నుంచి ఇప్పటివరకు ఢిల్లీ రాజధానిగా మారలేదు. మద్రాస్ నుంచి కర్నూలుకు ఎందుకు రావాల్సి వచ్చిందో మీకు తెలియదా?

అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వల్ల, భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకోసం ఆనాడు కర్నూలును రాజధానిగా చేసుకున్నాం. అక్కడ భవనాలు కట్టాం, గుంటూరులో హైకోర్టు పెట్టాం. ఆ తర్వాత అభివృద్ధి చెందిన హైదరాబాద్‌ను ఆంధ్రప్రదేశ్‌లో కలిపాం కాబట్టి అక్కడికి వెళ్లాం. ఆ తేడా కూడా మీకు తెలియకపోతే ఎలా? విభజన తర్వాత హైదరాబాద్ నుండి బయటకు వచ్చాక, మనందరం కలిసి ఏకగ్రీవంగా అమరావతిని ఎంచుకున్నాం. ఆనాడు మీరు కూడా దీన్ని సమర్థించారు కదా. మరి అధికారంలోకి రాగానే మాట మార్చడం ఏంటి? రాజధానిలో ఏదో లగ్జరీగా కట్టేస్తున్నారని, అడుగు పదివేలని మీరు చేసిన ఆరోపణలు ఒక్కటైనా రుజువు చేయగలిగారా? మీలాంటి ప్రభుత్వాలు భవిష్యత్తులో మళ్లీ వచ్చి రాజధానితో ఆటలాడకూడదనే ఉద్దేశంతోనే మేము అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నాం. రాజధాని మార్పు అనేది అంత తేలికగా కాకుండా, కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉండేలా తీర్మానం చేశాం. మేము కొత్తగా రాజధానిని నిర్ణయించడం లేదు, ఉన్న రాజధానిని కాపాడుతున్నాం. మీరు సీనియర్ నాయకులు. రేపు మీ వారసులు కూడా రాజకీయాల్లోకి వస్తారు. రాబోయే తరాలు అమరావతిని చూసి గర్వపడేలా ఉండాలి కానీ, 'మా తాతలు ఈ అద్భుత నగరాన్ని శ్మశానం అని తిట్టారు' అని తలదించుకునేలా చేయకండి.

### అరాచకానికి తావు లేకుండానే అమరావతికి చట్టబద్ధత

బొత్స గత చరిత్రను తప్పుగా వాడుతున్నారు. 1953లో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం వేరు, 1956లో ఏర్పడిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వేరు, ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్ వేరు. వేర్వేరు రాష్ట్రాలు ఏర్పడినప్పుడు రాజధానులు మారాయి తప్ప ఒకే రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ప్రతిసారీ రాజధానిని మార్చడం ఎక్కడా జరగదు. ఈ అరాచకానికి తావులేకుండానే చంద్రబాబు అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నారు. రాజధాని కట్టడానికి డబ్బులు లేవని చెప్పే మీరు, రుషికొండపై రూ. 600 కోట్లు పెట్టి ప్యాలెస్ ఎలా కట్టారు? ఆ డబ్బుతో అమరావతిలో అద్భుతమైన ఐకానిక్ భవనాలు వచ్చేవి కదా! ప్రజల సొమ్మును విలాసాలకు తగలేసి, ఇప్పుడు నీతులు చెప్పడం మీకే చెల్లింది. వికేంద్రీకరణ అంటే మూడు రాజధానులు ముక్కలు చేయడం కాదు. అనకాపల్లిలో స్టీల్ ప్లాంట్, అనంతపురంలో కియా మోటార్స్, రాయలసీమలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్, ప్రకాశంలో సోలార్ పరిశ్రమలు.. ఇలా ప్రతి జిల్లాకు ఉన్న వసతులను బట్టి పరిశ్రమలు తేవడమే అసలైన అభివృద్ధి. రేపు వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం జిల్లా కూడా కృష్ణా జిల్లా మాదిరిగా సస్యశ్యామలం అవుతుంది. అభివృద్ధి ఎలా చేయాలో, రాజధానిని ఎలా నిర్మించాలో చంద్రబాబు నాయుడు గారికి, తెలుగుదేశం నాయకత్వానికి మీరు చెప్పాల్సిన అవసరం లేదు. ఉత్తరాంధ్ర నాయకుడిగా ఉండి కూడా ఆ ప్రాంత అభివృద్ధికి మీరు చేసిందేమీ లేదు. సీనియర్ నాయకులుగా ఉండి ఇలాంటి పసలేని స్టేట్‌మెంట్లు ఇచ్చి మీకున్న గౌరవాన్ని తగ్గించుకోవద్దు. మేము కొత్తగా రాజధానిని సృష్టించడం లేదు, ఉన్న అమరావతికి చట్టబద్ధత కల్పించి రక్షణ ఇస్తున్నాం. దీన్ని గమనించి బాధ్యతగా ప్రవర్తించండి.' అని అశోక్‌బాబు వైసీపీ నేతలకు హితవు పలికారు.

# వీఎంఆర్డీఏ ప్రజాదర్బార్‌కి 14 వినతులు

**● సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న ఎం.వి ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం (చైతన్యరథం): వీఎంఆర్డీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నుంచి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. వినతులు ఇచ్చిన వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్లానింగ్, ఎస్టేట్ విభాగాలకు వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినతుల పరిష్కారంలో అన్ని అంశాలను పరిశీలించి, బాధితులకు సానుకూలంగా తగిన న్యాయం చేయాలని సూచించారు. గడువులోగా బాధితులకు సరైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా దర్బార్‌కి 14 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ విభాగానికి 4, ఎస్టేట్ విభాగానికి 5, రెవెన్యూ విభాగానికి 1, పరిపాలన విభాగానికి 4 చొప్పున వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి, విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

## : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



శృంగవరపుకోట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే అధినేత నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట మండలం, వేములాపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త, నిబద్ధత గల నాయకులు బొడబల్ల సన్యాసిరావు ఇటీవల ప్రమాదవశాత్తు నాటు ఎడ్ల బండి పైనుండి జారిపడి మృతి చెందడం అత్యంత విచారకరమని ఆమె పేర్కొన్నారు. సోమవారం వేములాపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే, సన్యాసిరావు కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చారు. సన్యాసిరావుకి టీడీపీ సభ్యత్వం ఉండటంతో, పార్టీ కేడర్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ.ఐదు లక్షల బీమా చెక్కును మృతుని భార్య బొడబల్ల ఉమాకి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "కార్యకర్త మరణం పార్టీకి తీరని లోటు, కానీ ఆ కుటుంబం రోడ్డున పడకుండా పార్టీ బీమా రూపంలో కొండంత అండగా నిలుస్తోంది" అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలోని పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా పీ -4



శ్రీకాకుళం (చైతన్యరథం): నియోజకవర్గ కేంద్రంలో "జీరో పావర్టీ పీ-4 తొలి వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ (SAPF), ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (APSDPS) సంయుక్తంగా నిర్వహించిన "జీరో పావర్టీ పీ-4" తొలి వార్షికోత్సవ వేడుకలు శ్రీకాకుళం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని, పలు అభివృద్ధి అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోండు శంకర్ మాట్లాడుతూ... శ్రీకాకుళం నియోజకవర్గాన్ని పేదరిక రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పీ-4 కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం, మెరుగైన విద్య, ఆరోగ్య సేవలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాన్ని సాధించగలమని నమ్ముతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పీ-4 భాగస్వామ్య మార్గదర్శకులుగా ఎంపికైన వారిని సన్మానించి అవార్డులు అందజేశారు. నియోజకవర్గంలో మొత్తం 931 మంది మార్గదర్శకులు, 13,827 బంగారు కుటుంబాలు గుర్తించబడగా, అందులో 6,697 కుటుంబాలను ఇప్పటికే దత్తత తీసుకోవడం గమనార్హమని తెలిపారు.

# రాజకీయ మనుగడ కోసమే వైసీపీ నాయకుల పాకులాట

**● ఉత్తరాంధ్ర పెద్ద నాయకులమని చెప్పుకునే వారే అసత్యాలు మాట్లాడుతున్నారు**

**● తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యమైంది**

**● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



టెక్కలి (చైతన్యరథం): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైకాపా నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఐదేళ్ల పాటు జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించి ప్రజల ఆగ్రహానికి గురైన వైకాపా నాయకులు, ఇప్పుడు తిరిగి ప్రజలను మభ్యపెట్టి రాజకీయ మనుగడ కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ముఖ్యంగా మూలపేట పోర్టు విషయంలో వైకాపా నాయకులు చేస్తున్న హడావిడి పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని ఆయన అన్నారు. ఏ ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాన్ని సందర్శించాలంటే ప్రభుత్వ అనుమతితో పాటు నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్న సంస్థ అనుమతి కూడా తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాంటి అనుమతులు పొందకుండా వేలాది మందితో ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శిస్తామని ప్రకటించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.

వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో జిల్లా అభివృద్ధిపై కనీస శ్రద్ధ చూపకుండా కేవలం పదవులు కాపాడుకోవడానికే పరిమితమైందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇప్పుడు శరవేగంగా జరుగుతున్న మూలపేట పోర్టు నిర్మాణాన్ని మేమే 80 శాతం పూర్తి చేశామని వైకాపా నాయకులు చెప్పడం పెద్ద అబద్ధమని అన్నారు. గత 40 ఏళ్లుగా భావనపాడు ప్రాంతంలో పోర్టు నిర్మాణం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసిందని, కేంద్ర సంస్థలు, నిపుణుల కమిటీలు పలు అధ్యయనాలు నిర్వహించి అనుకూల పరిస్థితులు తీసుకువచ్చాయని చెప్పారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూలపేట పోర్టు నిర్మాణ స్థలాన్ని మార్చి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనులు ప్రారంభించినప్పటికీ 20 శాతం కూడా పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు.

తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసి దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. పోర్టుతో పాటు జాతీయ రహదారి విస్తరణ, పోర్టు వరకు ఆరు లైన్ల రహదారి నిర్మాణం, రైల్వే లైన్ అనుమతులు, రైతులను ఒప్పించి భూముల సమీకరణ వంటి కీలక కార్యక్రమాలను కూడా విజయవంతంగా చేపట్టామని చెప్పారు. ఇప్పుడు పనులు చివరి దశకు చేరుకున్న సమయంలో ప్రజల్లో తమ ప్రాధాన్యం తగ్గిపోతుందనే భయంతో వైకాపా నాయకులు మళ్లీ అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా వేలాది మందితో పోర్టు సందర్శన పేరుతో సభలు పెట్టి, తామే పోర్టు నిర్మాణం పూర్తి చేశామని చెప్పడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమని విమర్శించారు.

# పాతపట్నం కేంద్రంలో పీ-4 తొలి వార్షికోత్సవం



పాతపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ (SAPF) మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (APSDPS) సంయుక్తంగా నిర్వహిస్తున్న "జీరో పావర్టీ - P4" తొలి వార్షికోత్సవ వేడుకలలో నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని పేదరికం లేని ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని అన్నారు. "పాతపట్నం నియోజకవర్గాన్ని పేదరికం రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడం మా లక్ష్యమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు.

# పేదవాడికి సొంత ఇంటి కలను నిజం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**●ఆముదాలవలస మున్సిపాలిటీలో 295 మంది లబ్ధిదారులకు ఘనంగా గృహప్రవేశ కార్యక్రమం**



ఆముదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గంలో ఆమదాలవలస పట్టణంలో 5 వ వార్డు సొట్టవానిపేట కాలనీలో లో గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పీఎంఏవై పథకంలో భాగంగా ప్రతి లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలో విడతల వారీగా రెండు లక్షల 30 వేల రూపాయలు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గృహప్రవేశం పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు ప్రభుత్వం అందించిన సహకారానికి సీఎంకి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గృహప్రవేశ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల మంది లబ్ధిదారుల కుటుంబాలు తమ సొంత ఇళ్లలోకి అడుగుపెట్టడం ఆనందదాయకమని, ఇది వారి జీవితాల్లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పేదల'సొంతింటి' కలను సాకారం చేసిన కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే మిరియాల



రంపచోడవరం (చైతన్యరథం): పోలవరం జిల్లాలో పీఎం-జన్ మన్ 367మరియు పి ఎమ్ ఎవై 24 వెరసి391గృహాల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి... రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శిరీషాదేవి అన్నారు. సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం రంపచోడవరం గృహ నిర్మాణ శాఖ జుజు ఏ.రవికుమార్ సౌజన్యంలో రంపచోడవరం మండలం భీరంపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామూహిక గృహ ప్రవేశాల ద్వారా పేదల సొంతింటి కలలను సాకారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెండో విడత ఇళ్ల పంపిణీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 2.5 లక్షల గృహ ప్రవేశాలను ఘనంగా నిర్వహించామన్నారు.

# పేదవాడి సొంతింటి కల సాకారం : ఎమ్మెల్యే గోరంట్ల

●రాజమహేంద్రవరంలో రూ.494 కోట్ల టిడ్కో గృహాల పంపిణీ

●అధునాతన సాంకేతికతతో నిర్మించిన ఇళ్లలో గృహప్రవేశాలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కీలక ముందడుగు వేస్తూ, రాజమహేంద్రవరం పరిధిలో రూ.494 కోట్ల వ్యయంతో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసిందనీ రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో భాగంగా, రాజమహేంద్రవరం సమీపంలోని నామవరం శాటిలైట్ సిటీలో సోమవారం ఈ గృహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొని లబ్ధిదారులకు గృహ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ... అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, నాణ్యమైన నిర్మాణంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన ఈ గృహ సముదాయాలను సోమవారం లబ్ధిదారులకు నామవరంలో అధికారికంగా అప్పగించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన గృహ సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. ఈ సముదాయాల్లో అంతర్గత రహదారులు, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా లబ్ధిదారులకు సౌకర్యవంతమైన జీవన వాతావరణాన్ని కల్పించామని తెలిపారు. ఈ గృహ సముదాయానికి సమీపంలోనే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, లబ్ధిదారులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని సూచించారు. త్వరలో జలజీవన్ మిషన్ ద్వారా గోదావరి నీటిని ప్రతి ఇంటికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం



అమలాపురం (చైతన్యరథం): ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న 2.50 లక్షల గృహప్రవేశ మహోత్సవాల సందర్భంగా, అమలాపురం పట్టణం 30వ వార్డులో జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంట పూజా కార్యక్రమాల్లో పాల్గొని, వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "పేదల సొంతింటి కల సాకారం కావడమే మన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రపంచ దేశాలు గర్వించేలా అద్భుత పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, అభివృద్ధికి నిలువుటద్దం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల పక్షాన నిలబడే పోరాట యోధుడు పవన్ కళ్యాణ్. ఈ ముగ్గురు నేతల త్రివేణి సంగమమే నేడు ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పాలనకు పునాది" అని కొనియాడారు.

# ప్రతి అర్హుడికి నివాస వసతి కల్పిస్తాం : తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం మండలం ఉదయపురం పంచాయతీ పరిధిలోని ధూళికుప్ప గ్రామంలో సోమవారం నాడు పీఎం-జన్ మన్ పథకం కింద రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నూతన గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించి ఇళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి నివాస వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమల అభివృద్ధి, శక్తి భద్రతలో కేంద్రం దృఢ మద్దతు

●ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు



కాకినాడ (చైతన్యరథం): రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు పార్లమెంట్‌లో లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్ర మంత్రులు సమగ్ర సమాధానాలు ఇస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల విస్తరణ మరియు శక్తి భద్రతకు కేంద్రం ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర MSME మంత్రి జితన్ రామ్ మాంఝీ దేశవ్యాప్తంగా MSE-CDP పథకం కింద 606 ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయని, అందులో 47 ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినవని చెప్పారు. రాష్ట్రంలో 11 కామన్ ఫెసిలిటీ సెంటర్లు (CFC\T), 36 మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు ఉండగా, ఇప్పటికే 5 జఖీజలు, 12 ప్రాజెక్టులు పూర్తి అయ్యి కార్యకలాపాలు ప్రారంభించాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది ఉపాధి అవకాశాలుసృష్టించబడ్డాయని వివరించారు. విద్యుత్ రంగంపై అడిగిన ప్రశ్నకు కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద నాయక్ స్పందిస్తూ, 2030 నాటికి శిలాజేతర వనరుల నుంచి 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. శక్తి నిల్వ వ్యవస్థలు విద్యుత్ సరఫరా స్థిరత్వానికి కీలకమని పేర్కొంటూ, దేశానికి 208 గిగావాట్ గంటల నిల్వ సామర్థ్యం అవసరమని అంచనా వేయగా, ప్రస్తుతం 35.8 గిగావాట్ గంటల సామర్థ్యం నిర్మాణ దశలో ఉందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎంపీ సానా సతీష్‌బాబు మాట్లాడుతూ,... కాకినాడ MSME క్లస్టర్లకు అపారమైన సామర్థ్యం ఉందని, సుమారు 60,000 పైగా ఉపాధి అవకాశాలు సృష్టించే వీలుందని పేర్కొన్నారు. ఈ క్లస్టర్లను TEAM' పథకం కింద ప్రాధాన్యతగా చేర్చి, డిజిటల్ మద్దతు అందించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. అలాగే అన్ని కామన్ ఫెసిలిటీ సెంటర్లలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గృహాల పంపిణీతో పేదల సొంతింటి కల సాకారం

● 21 నెలల్లోనే 5.50 లక్షల ఇళ్లు అందజేత

● 2029 నాటికి 'హౌసింగ్ ఫర్ ఆల' లక్ష్యం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గృహ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 2.50 లక్షల మంది లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రతి పేద కుటుంబం తమ సొంత ఇంటిలో అడుగుపెడుతున్న ఈ క్షణం ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 21 నెలల్లోనే రెండోసారి భారీ స్థాయిలో ఇళ్ల పంపిణీ చేపట్టడం తమ కట్టుబాటుకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. పేదలకు పక్కా ఇళ్లు అందించాలనే సంకల్పానికి నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పునాది వేసారని, అదే స్ఫూర్తితో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**వేగంగా ఇళ్ల నిర్మాణం :**

గత 21 నెలల్లోనే మొత్తం 5.50 లక్షల ఇళ్లు లబ్ధిదారులకు అందించామని ఎమ్మెల్యే వాసు వివరించారు. ఇందులో పీఎంఏవై అర్బన్ కింద 4.52 లక్షలు, పీఎంఏవై గ్రామీణ్ కింద 78 వేల ఇళ్లు, పీఎం జన్మాన్ కింద 20 వేల ఇళ్లు ఉన్నాయని తెలిపారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో 2014-2019 మధ్య కాలంలో 8 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.

**పెరిగిన ఆర్థిక సాయం :**


పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని గణనీయంగా పెంచినట్లు తెలిపారు. పీఎంఏవై అర్బన్ కింద సాయాన్ని రూ. 1.80 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు పెంచగా, గ్రామీణ్ కింద రూ.2.39 లక్షలు అందిస్తున్నామని చెప్పారు. అదనంగా ఎస్సీ, బీసీ వర్గాలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పీవీటీజీలకు రూ.1 లక్ష అదనపు సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యలతో లక్షలాది కుటుంబాలకు భారీ ఆర్థిక లబ్ధి చేకూరుతోందన్నారు.

# సొంతింటి కల సామాజిక గౌరవం : ఎమ్మెల్యే ముప్పిడి



కోవ్వూరు (చైతన్యరథం): ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం మన ఇల్లు - మన గౌరవం సామూహిక గృహప్రవేశాలు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని కోవ్వూరు మండలం, దొమ్మేరు గ్రామంలో హౌసింగ్ లే అవుట్‌లో లబ్ధిదారుడు చెవ్వూరి నాగలక్ష్మిచే నిర్మించిన నూతన గృహ వేడుకలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంతింటి కల - సామాజిక గౌరవమని, ప్రతి కుటుంబానికి శాశ్వత నివాసం కల్పించి, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "సామూహిక గృహప్రవేశాల" కార్యక్రమం సామాన్యుడి సొంతింటి కలను ప్రభుత్వ సహకారంతో నిజం చేస్తూ జరుపుకుంటున్న ఒక వేడుకని, ప్రతి పౌరుడికి కనీస నివాస వసతి మరియు మౌలిక సదుపాయాలను అందించాలనే ప్రభుత్వ నిశ్చయానికి, ఈ కార్యక్రమం ఒక నిదర్శనమన్నారు. సమాజంలోని ఏ ఒక్కరూ మౌలిక సదుపాయాలు లేకుండా ఉండకూడదు అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు



కొత్తపేట (చైతన్యరథం): రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, ప్రతి పేదవాడికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం వాడపాలెంలో ఏర్పాటు చేసిన సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో లబ్ధిదారులతో కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గంలో ప్రతి పేదవాని సొంతింటి కల సాకారం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం : గద్దె అనురాధ

విజయవాడ (చైతన్యరథం): పేదల ఇళ్ల సమస్యను గత వైసీపీ ప్రభుత్వం రాజకీయ లాభాల కోసం మాత్రమే వినియోగించుకుందని టిడ్కో గృహాలను పూర్తి చేయకుండా సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేసిందని కూటమి ప్రభుత్వం టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ తెలిపారు. సోమవారం ఉదయం జక్కంపూడిలో నిర్మించిన టిడ్కో గృహాల సమూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త ఇళ్లలో ప్రవేశించిన లబ్ధిదారులను వ్యక్తిగతంగా కలుసుకుని వారితో మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు. 2014-2019 మధ్యలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో నిర్మించిన టిడ్కో గృహాలు నాణ్యతతో, అన్ని సౌకర్యాలతో నిర్మించబడ్డాయని, చంద్రబాబు కట్టిన టిడ్కో గృహాలకు జగన్ ఇచ్చిన సెంటు స్థలాలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని గద్దె అనురాధ వ్యాఖ్యానించారు.

# అతిసారా లేదు - ప్రజలు భయపడవద్దు : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు నియోజకవర్గంలోని ఈపూరు మండలం పొనుగోటివారిపాలెంలో అతిసార వ్యాధి ప్రబలుతోందన్న వార్తలపై తక్షణమే స్పందించారు. పొనుగోటివారిపాలెం ఘటనపై సమాచారం అందిన వెంటనే, ఆయన న్యూజిలాండ్ నుండి ఫోన్ ద్వారా స్థానిక వైద్యాధికారులతో మరియు ఉన్నతాధికారులతో మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై ఆరా తీసి, తక్షణమే వైద్య బృందాలను పంపి సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అతిసార కేసులు నమోదు కాలేదు, కేవలం వాతావరణ మార్పుల వల్ల వచ్చిన సాధారణ విరోచనాలు మాత్రమే" అని అధికారులు నిర్ధారించడంతో, ప్రజలెవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. తాను దూరంగా ఉన్నా, గ్రామ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నానని, వైద్య సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని, పరిశుభ్రమైన ఆహారం మరియు కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**వినుకొండలో ఘనంగా పి.ఎం. అవాస్ యోజన గృహప్రవేశాలు**

పట్టణంలోని 2వ వార్డు, సీతయ్య నగర్‌లో సోమవారం ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద నిర్మించిన నూతన గృహాలకు సంబంధించిన గృహప్రవేశ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు అధికారులు మరియు స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు కొత్త ఇళ్లను అధికారికంగా అప్పగించారు.

# ఆర్థికంగా బలోపేతం చేయడమే పీ-4 లక్ష్యం



బాపట్ల (చైతన్యరథం): నియోజకవర్గంలోని స్థానిక వి కన్వెన్షన్‌లో పీ-4 (ప్రభుత్వం, ప్రైవేటు ప్రజల భాగా స్వామ్యం) కార్యక్రమం ప్రవేశపెట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా యం.బి.కె 10-20 స్వర్ణంధ్ర, ఏ- 2027. ఆకాంక్ష నుండి సాధన వరకు ఏడాదిలో 2.1 లక్షలకు పైగా జీవితాలలో వెలుగులు నింపడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే... ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పీ-4 నమూనా ఒక విప్లవాత్మకమైన అడుగు... కేవలం ప్రభుత్వమే కాకుండా, ప్రైవేటు సంస్థలు మరియు సామాన్య ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేయడం ఆయనకే సాధ్యమైంది. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా బాపట్లను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడమే తమ ధ్యేయం. అందుకు ఈ పీ-4 నమూనా ఒక బలమైన పునాది,' అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి తోడుగా దాతలు, ప్రైవేటు సంస్థలు మరియు ప్రజలు భాగస్వాములు కావడం వల్లే ఇంత తక్కువ కాలంలో ఈ స్థాయిలో ఫలితాలను సాధించగలిగామని అన్నారు. పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా, ప్రతి ఒక్కరినీ ఆర్థికంగా బలోపేతం చేసి వారిని 'బంగారు కుటుంబాల' సభ్యులుగా మార్చడమే ఈ కార్యక్రమ అంతిమ లక్ష్యమని నరేంద్రవర్మ పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటన కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 51వ రోజుకు చేరుకోగా, గ్రామ ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను స్వయంగా విని పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కారం అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. తక్షణమే పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై స్థానిక నాయకులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు.

# పేదవారి సొంత ఇంటి కల... నిజం చేస్తాం : ఎమ్మెల్యే వెనిగండ్ల

◆ గుడివాడలో 1310 మందికి పీఎంఏవై గృహాలు అందజేత



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలో పేద వర్గాల సొంత ఇంటి కలలో నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. PMAY గుడివాడలో 1310 గృహాలు మంచిదైనట్లు ఆయన వెల్లడించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం 2.0 కింద మంజూరు చేసిన రూ.2.50 లక్షల నిధులతో గుడివాడ పట్టణం 30వ వార్డు వడ్డే వారి స్ట్రీట్‌లో నిర్మాణం పూర్తి చేసుకున్న పూరేటి వరలక్ష్మి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే రాము నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చక్కటి ఇంటినీ నిర్మించుకున్నారు అంటూ... గృహ యజమాని వరలక్ష్మి కుటుంబ సభ్యులను అభినందిస్తూ ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం హౌసింగ్ శాఖ రూపొందించిన గృహ నమూనా తాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల ఇళ్లను పంపిణీ చేస్తుందన్నారు.

# కూటమి ప్రభుత్వంతో పేదల సొంతింటి కల సాకారం



మైలవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల సాకారం అయిందని, కనులు పండువగా పేదల ఇళ్ళ గృహప్రవేశాలు చేసుకోవటం ఎంతో సంతోషకరమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామంలో పేదల సామూహిక గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ఐ.ఏ.ఎస్‌తో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... జక్కంపూడి లే అవుట్‌లో ఎన్టీఆర్ హౌసింగ్ ఫేజ్ 1 కింద 121 పక్కాగృహాలు మంజూరు చేయగా 84 మంది లబ్ధిదారులు గృహనిర్మాణాలు పూర్తి చేశారన్నారు. ఒక్కో ఇంటికి రూ.1.80లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

**సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే**

పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని, నియోజకవర్గంలో పల్లెపండుగ కింద సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.32.92 కోట్లు కేటాయించామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. పల్లెపండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామంలో రూ.30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సోమవారం ఆయన ప్రారంభించారు.

# పీ-4 వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో ప్రావర్టీ, పీ-4 కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, అమృతలూరు మండలంలో ఘనంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేమూరు శాసనసభ సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ప్రారంభమైన పీ-4 కార్యక్రమం, 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను పేదరిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం అనే మహత్తర లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమం "స్వర్ణాంధ్ర విజన్ 2047"లో భాగంగా సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రూపుదిద్దుకుంది. ఈ పథకంలో అత్యంత పేద కుటుంబాలను "బంగారు కుటుంబాలు"గా, వారికి అండగా నిలిచే దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు, సంస్థలను గుర్తించి, సమాజంలోని ఆర్థికంగా బలమైన వర్గాలు వెనుకబడిన కుటుంబాలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు వంటి రంగాల్లో తోడ్పాటు అందిస్తున్నాయని తెలిపారు.

# ఏపీలో 528 కస్తూర్బా విద్యాలయాల్లో అడ్మిషన్లకు ఆస్కారం

● 1.16 లక్షల మంది విద్యార్థినులకు ప్రవేశ అవకాశం

● ఎంపీ కేశినేని శివనాథ్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానం



న్యూఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 528 కస్తూర్బా విద్యాలయాల్లో అడ్మిషన్లకు అవకాశం ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 587 విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 528 పాఠశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఆయా విద్యాలయాల ద్వారా 1.16 లక్షల మంది విద్యార్థినిలకు ప్రవేశం కలగనుందని మంత్రి చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్‌సభలో కస్తూర్బా పాఠశాలలు మంజూరు, మంజూరైన విద్యాలయాల్లో ఎన్ని అందుబాటులోకి వచ్చాయి? విద్యార్థినిలకు ప్రవేశాలు, తదితర వివరాలు కోరుతూ అడిగిన ప్రశ్నకు మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి) పనితీరుపై ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల కోసం కేంద్రం భారీగా నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. 2021-22లో రూ. 329.80 కోట్లు కేటాయించగా, 2023-24లో రికార్డు స్థాయిలో రూ. 749.97 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 464.10 కోట్ల (46,410.07లక్షలు) నిధులను ఆమోదించినట్లు వివరించారు ఈ నిధులను సమగ్ర శిక్ష పథకం కింద విడుదల చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని 21 జిల్లాల్లో విస్తరించి ఉన్న ఈ విద్యాలయాల్లో మొత్తం 1,16,160 మంది విద్యార్థినులకు ప్రవేశం కల్పించే సామర్థ్యం ఉందని మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో గరిష్టంగా 51 పాఠశాలలు మంజూరు కాగా 48 అందుబాటులో ఉన్నాయన్నారు. నంద్యాల జిల్లాలో 47 మంజూరు కాగా 46 పని చేస్తున్నాయని, విజయనగరం జిల్లాలో 46 మంజూరు అయితే 43 పని చేస్తున్నట్లు వివరించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 46 మంజూరు కాగా 43 పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. కర్నూలు జిల్లాలో మంజూరైన 42 పాఠశాలలు అన్నీ ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

# నెల్లూరులో ఘనంగా పీ4 వార్షికోత్సవం

## ముఖ్య అతిథిగా పురపాలక మంత్రి నారాయణ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మార్గదర్శి – బంగారు కుటుంబం పీ4 వార్షికోత్సవ కార్యక్రమాలు నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్ లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి పుట్టినపీ4 ద్వారా పేదల ఆర్థిక స్థితిగతులను మార్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు. వెల్త్, హెల్త్, హ్యాపినెస్ అనే పది సూత్రాలతో ముందుకు సాగుతూ, సమాజంలోని 10 శాతం సంపన్నులు పేదరికంలో ఉన్న 20 శాతం మందికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. నెల్లూరు సిటీలో ఇప్పటికే 9,959 బంగారు కుటుంబాలను గుర్తించామని, వారికి చేయూతనిచ్చేందుకు 503 మంది మార్గదర్శకులు ముందుకు రావడం శుభపరిణామమని మంత్రి కొనియాడారు. మార్గదర్శకులుగా నిలిచిన నవజీవన్ సంస్థ, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, షేక్ బాషాలను మంత్రి ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. తన పిల్లలు కూడా 8 వేల సైకిళ్లను ఉచితంగా అందించి మార్గదర్శులుగా నిలవనున్నారన్నారు. సుమారు వెయ్యి మందికి ఉచిత కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 150 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మరో 16 స్కూళ్లను ఆధునీకరిస్తున్నామని, అదానీ కంపెనీ సహకారంతో కేవలం 2 రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్లు తహసీన్ ఇంతియాజ్, రూప్ కుమార్ యాదవ్, బంగారు కుటుంబాలు పాల్గొన్నాయి.

# సంపన్నవర్గాలతో సామాజిక సేవే పీ4 లక్ష్యం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): నిరుపేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం కోవూరు నియోజకవర్గంలో విప్లవాత్మక మార్పులు తెస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలతో నిర్వహించిన జూమ్ మీటింగ్లో పాల్గొన్న ఆమె అభివృద్ధికి కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా కోవూరు నియోజకవర్గంలో సంపన్నులైన దాతలు, పారిశ్రామికవేత్తల సహకారంతో కోట్లాది రూపాయల విలువైన పనులను పూర్తి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. మాగుంట లేఅవుట్ లోని వీపీఆర్ కార్యాలయంలో పీ4 మార్గదర్శులకు ఆమె దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పీ4 పురోగతిలో ఇందుకూరు పేట మండలం ముందంజలో వుందనన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ రెడ్డి వారి మిత్రుల సహకారంతో అటు టూరిజం ఇటు స్థానిక మత్స్యకారులకు ఉపాధి దొరికేలా మైపాడు తీరంలో 8 కోట్ల 60 లక్షలతో బకింగ్ హామ్ కెనాల్ ఆధునీకరణ చేపట్టిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి సహకారంతో 2 కోట్లతో బుచ్చిరెడ్డిపాళెం పట్టణ మార్కెట్ కాంప్లెక్స్ పునర్నిర్మాణ పనులు చేపట్టామని రెడ్డి ల్యాబ్స్ ఇందుకూరుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు రూ. 50 లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు అందచేసేందుకు దోహదపడిందనన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ఇతర వసతుల కల్పన కోసం రూ. 7 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామని స్కూల్స్ పునః ప్రారంభమయ్యే జూన్ 10 నాటికి అన్ని పాఠశాలల రూపు రేఖలు మారుస్తామన్నారు.

# కావలిలో ఘనంగా పీ4 వార్షికోత్సవం

## ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి (చైతన్యరథం): కావలి ఆర్డీఓ కార్యాలయంలో పీ4 మొదటి వార్షికోత్సవం బంగారు కుటుంబాల లక్ష్యంపై సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హాజరై అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం జరిగింది. పేదల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదలపై ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా సమీక్షించారు. అనంతరం 8 మంది మార్గదర్శకులను ఎమ్మెల్యే గారు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు దాతలు, సేవాభావం ఉన్న వ్యక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

# పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యం

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు (చైతన్యరథం):రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలన్న సదుద్దేశంతోపీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.పీ4 మొదటి వార్షికోత్సవ వేడుకలను సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశీ అతిధులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా సాయం అందుకుంటున్న వారు కాకుండా వైద్యం, చదువు, ఉపాధి లాంటి తీరని అవసరాలను గుర్తించి, సాయం అందించేందుకు కార్యక్రమం అమలు చేస్తున్నారని చెప్పారు. బయట ప్రాంతాల్లో స్థిరపడి, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు సొంత ఊరిలో పేదలకు అండగా నిలిచేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే



పిలుపునిచ్చారు. ముఖ్యంగా పేద పిల్లల చదువులు, వైద్యం కోసం సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో కందుకూరు తహసిల్దార్ మురళి, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ అనూష, యంగ్ ప్రొఫెషనల్ అనిల్, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా పీ4 వార్షికోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి (చైతన్యరథం): స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ ప్లాన్లో భాగంగా ౹ా4 ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్లో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అందరూ సమానత్వంతో ఉండేందుకు పీ4 కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నా లేకపోయినా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నానని, సేవ చేయాలనే తపన ఉంటే అవకాశాలు స్వయంగా వస్తాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి జరిగిందని విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. మార్గదర్శి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పీ4తోనే సమానత్వ సాధన సాధ్యం



ఒంగోలు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్ షిప్ పీ4 మొదటి వార్షికోత్సవం సందర్భంగా పేదలకు సహాయం చేయడంలో ఉత్తమ మార్గదర్శకులుగా ఎంపిక అయిన వారిని సోమవారం ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ మాట్లాడుతూ అభివృద్ధి పరంగా సమాజంలో ఆర్థిక స్థితిమంతులు పేదరికంతో అట్టడుగున ఉన్న 20 శాతం మందికి వెన్నుదన్నుగా నిలిచేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని గత ఏడాది ప్రారంభించినట్లు చెప్పారు. సమాజం అందించిన సహకారంతో ఉన్నత స్థానానికి ఎదిగిన వారు తిరిగి సమాజానికి సహాయం చేసేలా ముందుకు రావాలని జనార్ధన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉడా చైర్మన్ రియాజ్, పిడిసిసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య కమీషనర్ పాల్గొన్నారు.



దర్శిలో జరిగిన గృహప్రవేశంలో పాల్గొన్న దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



యర్రగొండపాలెంలో 2.30 లక్షలతో నిర్మించిన నూతన గృహాన్ని ప్రారంభించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



# ఒంటిమిట్ట రాములోరి కళ్యాణానికి పకడ్బందీ ఏర్పాట్లు

### పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు, సమీక్షించిన మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

ఒంటిమిట (చైతన్యరథం): భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత ఆదేశించారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. వచ్చేనెల 1న నిర్వహించనున్న ఈ కల్యాణోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం టీటీడీ జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై సోమవారం ఒంటిమిట్ట టీటీడీ అతిథి గృహంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం తదితర అధికారులు పాల్గొన్నారు.

రాముల వారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గత పది రోజులుగా టీటీడీ జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గ్యాలరీలలో త్రాగునీరు, ప్రసాదాల పంపిణీ వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ సమన్వయ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నాయకులు భూపేష్ రెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి, జగన్ మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



డోన్‌లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తదితరులు



నంద్యాల గృహప్రవేశానికి వెళ్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్



మడకశిర గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తదితరులు

## ఎమ్మిగనూరులో ఘనంగా పీ4 వార్షికోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరావు

ఎమ్మిగనూరు (చైతన్యరథం): ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన పీ4 వార్షికోత్సవంలో ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఆకాంక్ష నుండి సాధన వరకు కేవలం ఒక సంవత్సరంలోనే 2.1 లక్షలకు పైగా కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన అభివృద్ధి ప్రయాణమే పీ4 వార్షికోత్సవమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిధ్వనించేలా చేయడం, సమష్టి అభివృద్ధి స్ఫూర్తిని ప్రతిబింబించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంప్రదాయ సంక్షేమ విధానాల నుండి సహకార ఆధారిత సాధికారత సుసంపన్నత వైపు రాష్ట్రం అడుగులు వేస్తోందని, సహాయాధారిత విధానాల నుండి స్వయం పోషక వ్యవస్థ వైపు మార్పును ఈ కార్యక్రమం స్పష్టంగా సూచిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఇందులో పౌరులు రాష్ట్ర



ఆర్థిక ప్రగతిని ముందుకు నడిపే క్రియాశీలక భాగస్వాములుగా మారుతున్నారని తెలిపారు. "బంగారు కుటుంబం, మార్గదర్శక విధానం" ద్వారా ప్రతి కుటుంబం మార్గదర్శకుల సూచనలతో అభివృద్ధి సాధించి బంగారు కుటుంబంగా రూపాంతరం చెందగలదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో క్రియాశీలక మార్గదర్శకులుగా సేవలందిస్తున్న ఆల్ఫ్రెడ్ రాజు, భాస్కర్ల చంద్రశేఖర్, పి. హైమవతి ఇతర మార్గదర్శులను ఎమ్మెల్యే సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు.



కళ్యాణదుర్గంలోగృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు తదితరులు

## రేపు శ్రీసత్యసాయి జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

### జిల్లా టీడీపీ అధ్యక్షుడు మడకడశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆహ్వానం



మడకశిర (చైతన్యరథం): శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ కార్యాలయ ప్రారంభోత్సవ మహోత్సవాన్ని ఏప్రిల్ 1న నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చి జయప్రదం చేయాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వెళ్లే దారిలో, అమూల్య లే అవుట్ ప్రక్కన నిర్మించిన జిల్లా పార్టీ కార్యలయ ప్రారంభోత్సవానికి ఏప్రిల్ 1న జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సవిత, జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు పెద్దఎత్తున హాజరవుతున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు.

## పీ4 దేశానికే ఆదర్శంగా మారింది

### ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి

అనంతపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో చేపట్టిన పీ-4 కార్యక్రమం.. నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పీ 4 కార్యక్రమానికి సంవత్సరం పూర్తైన సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇరువురితోనూ పరస్పర సంభాషణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మార్గదర్శి కుటుంబాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘనంగా సత్కరించారు. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది పేదరికంతో ఇబ్బంది పడుతున్నారని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. కరవు ప్రాంతంలో



పేదరికంతో బాధపడుతున్న కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మరికొంత మంది ముందుకు రావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



## పేదవాడి ఇంటి కలను నిజం చేస్తాం

### పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): పేదవాడి ఇంటికలను నిజం చేస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ మూడో వార్డులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రూ.2.5 లక్షలతో యశోద, వెంకటేష్, నాగమ్మ, వెంకట రాముడు నిర్మించిన గృహాలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలు, పూలు,పండ్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి ప్రజాప్రతినిధులు ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కూటమి పార్టీకి చెందిన పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు సామకోటి ఆదినారాయణ, రట్నప్ప చౌదరి, గంగాధర్ నాయుడు, సురేష్, ఆదినారాయణ రెడ్డి శ్రీరామ్ రెడ్డి, కృష్ణ ప్రసాద్,మనోహర్, రమణ, జయప్రకాష్, అంబులెన్స్ రమేష్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




జమ్మలమడుగు కార్యాలయంలోఏర్పాటుచేసిన పీ4 కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సి. భూపేష్ సుబ్బరామిరెడ్డి,





# ఆత్మ గౌరవానికి ప్రతీక
# తెలుగుదేశం పార్టీ

## ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవం

**వర్చువల్‌గా పాల్గొన్న టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఏపీఎన్ఆర్‌టీఎస్ అధ్యక్షుడు వేమూరి రవికుమార్, ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్, టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ**

**గల్ఫ్:** నాలుగు దశాబ్దాలుగా తెలుగు ప్రజల ఆశయాలకు, ఆత్మ గౌరవానికి, అభివృద్ధి లక్ష్యాలకు ప్రతీకగా నిలిచిన ప్రజల పార్టీ తెలుగుదేశం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వర్చువల్ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మ గౌరవ నినాదంతో నందమూరి తారకరామారావు చేతుల మీదుగా 1982 మార్చి 29న ఆవిర్భవించిన టీడీపీ సామాన్యుడి స్వరంగా మారిందన్నారు. నాలుగున్నర దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ మరింత దృఢంగా ఎదిగి అభివృద్ధి, సంక్షేమ పరిపాలనకు మారుపేరుగా నిలిచిందన్నారు. సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు అన్న మూల సిద్ధాంతంతో తెలుగుదేశం పార్టీ 44 ఏళ్లుగా ప్రజాసేవలో ఉంటూ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తూ, సంక్షేమ రాజ్య నిర్మాణానికి శ్రీకారం చుట్టిన పార్టీగా టీడీపీ విశిష్ట గుర్తింపు పొందిందని తెలిపారు.










కోటి మందికి పైగా సభ్యత్వంతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తెలుగుదేశం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో దిగ్విజయంగా ముందుకు సాగుతోందని తెలిపారు. పాలనలో మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తూ తనదైన శైలిలో పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబునాయుడు అని ప్రశంసించారు. ఆశయాలకు కట్టుబడి, భవిష్యత్తు తరాల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేయడంలో పార్టీ కేడర్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్లా శ్రీనివాసరావుతో పాటు ఏపీఎన్ఆర్‌టీఎస్ అధ్యక్షుడు వేమూరి రవికుమార్, ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్ వర్చువల్‌గా హాజరై గల్ఫ్‌లోని ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఏపీఎన్ఆర్‌టీఎస్ డైరెక్టర్ నాగేంద్రబాబు అక్కిలి, ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ సమన్వయకర్త రాజశేఖర్ చప్పిడి సమన్వయం చేశారు.

సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్, ఒమాన్ దేశాలకు చెందిన ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**సౌదీ అరేబియా నుంచి...** ఖాలిద్ సైఫుల్లా, సరధి నాయుడు వడలమూడి, బర్హాస్, చంద్రశేఖర్, శ్రీనివాస్ కొగంటి, రాజశేఖర్, జానీ షేక్, భవానీశంకర్, సుచరిత, శిల్పా గద్దం, అక్షిత చెన్నుపాటి, నరేష్ చెన్నుపాటి, శ్వేత చెన్నుపాటి, సతీశ్, జయలక్ష్మి సుగవాసి, నవీన్ గుండు, ఆనంద్ దాడి, నవీన్ సుగవాసి, అర్చన, శ్రీనివాస్ బలుసు, స్వామి, రంజిత్

**బహ్రెయిన్ నుంచి...** హరిబాబు, రఘునాథ్‌బాబు, సతీష్ శెట్టి, మోహన్, సతీష్ బొల్లా

**కువైట్ నుంచి...** వెంకట్ కొడూరి, సుధాకర్ కుదరవల్లి, ఈశ్వర్ నాయుడు, దివాకర్, ముస్తాక్, సురేష్ మాలేపాటి, బెజవాడ నాగేశ్, రవి మల్లిశెట్టి, రషీద్

**ఖతార్ నుంచి...** రమణ గొట్టిపాటి, నరేష్ మద్దిపాటి, రవి పొనుగుమాటి, విక్రమ్, గోవర్ధన్, శాంతయ్య, కవీంద్ర, రమేష్

**యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బృందం తరపున** విశ్వేశ్వరరావు మోతుకూరి, తులసికుమార్ ముక్కు, రాజా రవి, ప్రసాదు దారపనేని, మోహన్ మురళి, సాహుల్ సూర్యదేవర, సునీల్ బోయపాటి, సురేంద్ర బెజవాడ, తోహిద్ షేక్

**ఒమాన్ నుంచి...** సత్య శ్రీధర్, కంతేటి రాఘవేంద్ర, అనిల్ నాగిడి పాల్గొన్నారు.














## వాషింగ్టన్ వీధుల్లో
# తెలుగు జాతి ఆత్మగౌరవ జెండా
### ప్రవాసాంధ్రుల ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ వేడుకలు

**వాషింగ్టన్:** టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలను వాషింగ్టన్ డీసీలో పార్టీ అభిమానులు, ప్రవాసాంధ్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావుకు ఘన నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ... సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న నినాదానికి కట్టుబడిన తెలుగుదేశం పేద, బలహీనవర్గాల సంక్షేమానికి, యువత భవితకు, మహిళా సాధికారతకు అవిశ్రాంత కృషి చేస్తూనే ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యువత సాంకేతిక భవితకు బాటలు వేసిందన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవమే పునాదిగా అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని, ఆపై దార్శనికుడు చంద్రబాబునాయుడు అవిరళ కృషితో తెలుగు రాష్ట్రాలను ప్రగతి బాట పట్టించారని కొనియాడారు. ఇటీవల ఏపీ శాసనసభలో రాజధానిగా అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తూ చేసిన తీర్మానం చరిత్రలో మైలురాయిగా నిలుస్తుం దన్నారు. ఇది రాష్ట్ర బంగారు భవితకు బాటలు వేస్తుందని కార్యక్రమ సమన్వయకర్త భానుప్రకాష్ మాగులూరి అన్నారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదు, లక్షలాది యువత కలలను సాకారం చేసే పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి సాధించాలన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఇనుమడింపజేసే సమున్నత వేదికగా మిగిలిపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యశస్వి బొద్దులూరి, సుధీర్ కొమ్మి, సాయి బొల్లినేని, రవి అడుసుమిల్లి, సాయిశ్రీనివాసరెడ్డి భూమిరెడ్డి, ఠాగూర్, వెంకటేశ్వర్రావు సామినేని, కిషోర్ కొడాలి, రామకృష్ణ ఇంటూరి, కృష్ణమోహన్ జంపాల, వినీల్ శ్రీరామినేని, మురళీకృష్ణ కట్ల, హనుమంతరావు కూచి, రమేష్ రావిపూడి, సీతారామారావు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వల్లే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

- ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం
- బే ఏరియాలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**బే ఏరియా:** ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే పునాదులపై తెలుగుదేశం పురుడు పోసుకుందని, ఆ పార్టీ వల్లే తెలుగుజాతికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించిందని ఉత్తర అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం పేర్కొన్నారు. బే ఏరియా మిల్పిటాస్ పట్టణంలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ప్రవాసాంధ్రులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కోమటి జయరాం జూమ్ కాల్ ద్వారా మాట్లాడుతూ... 'ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో టీడీపీ అనేక మార్పులు తీసుకొచ్చింది. సమాజంలో అసమానతలను తొలగించి, బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారం దక్కేలా చేసింది. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు, లోకేష్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారు. కొంగొత్త రాజకీయ ఆవిష్కరణలు, నూతన సంస్కరణలకు తెలుగుదేశం పార్టీ ప్రయోగశాల' అన్నారు. గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ 24 ఏళ్లు అధికారంలో, 20 ఏళ్లు ప్రతిపక్షంలో ఉంది. ఈ 44 ఏళ్ల ప్రయాణంలో ప్రజల పక్షానే నిలిచి అనేక ఉద్యమాలు చేసింది' అన్నారు.

తానా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకట్ కోగంటి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని తెలిపారు. ఆయన తెచ్చిన ఐటీ విప్లవం వల్లే తాము అమెరికాలో స్థిరపడ్డామన్నారు. రాజశేఖర్ పర్వతనేని సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో విజయ్ గుమ్మడి, శ్రీకాంత్ దొడ్డపనేని, శ్రీనివాసు తడపనేని, విజయ్ జెట్టి, వెంకట్ అడుసుమల్లి, సుబ్బా యంత్ర, రమేష్ మల్లారపు, రవి అడుసుమల్లి, హరి సన్నిధి, భాస్కర్ మొలకలపల్లి, రవి కిరణ్, ఎంవీరావు, భరత్ ముప్పిరాల, గాంధీ పాపినేని, శివ గుమ్మడి, జగదీష్ గింజుపల్లి, రామ్ తోట, శ్రీనివాస్ వల్లూరుపల్లి, సురేష్ పోతినేని, భాస్కర్ అన్నే, వాసు బండ్ల, రాజా కొల్లి, సీతారాం కోడలి, చంద్ర గుంటుపల్లి, శ్రీనివాసు పతకమూరి తదితరులు పాల్గొన్నారు.




## కోవెంట్రీ నగరంలో
# పసుపు జెండా రెపరెపలు

**లండన్:** యూకేలోని కోవెంట్రీ నగరంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి వేడుక జరిపారు. ఎన్టీఆర్, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పార్టీని 44 సంవత్సరాలుగా విజయవంతంగా నడిపిన తీరు, రాష్ట్రాభివృద్ధికి వారు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. పార్టీలో యువరక్తాన్ని నింపుతున్న యువ నేత, మంత్రి నారా లోకేష్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో కోవెంట్రీ నగరానికి చెందిన తెలుగు యువత సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని
# అమరావతి

- ఆత్మగౌరవానికి ప్రతీక, అన్ని జిల్లాల అభివృద్ధికి దిక్సూచి
- అమరావతికి చట్టబద్ధతపై తీర్మానం అభినందనీయం
- ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ నాయకులు




**అమరావతి (చైతన్యరథం):** ప్రజా రాజధాని అమరావతికి మద్దతుగా అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు, ప్రవాసాంధ్రులు స్వాగతించారు. ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం ఆధ్వర్యంలో జరిగిన జూమ్ సమావేశంలో సుమారు 200 మంది ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. "తెలుగు జాతి ఆత్మగౌరవం నిలబెట్టేలా, 5కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా శాసనసభ వేదికగా ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ చేసిన తీర్మానం అభినందనీయం. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి, తెలుగు ప్రజలకు జాతీయ, అంతర్జాతీయ కీర్తి ప్రతిష్టలు కల్పించేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తోంది. రైతుల ఆకాంక్షలు నెరవేర్చేలా, యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలా, బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా రాజధాని అమరావతిపై తీర్మానం చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, మంత్రులకు, తీర్మానానికి సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు" అంటూ ఎన్ఆర్ఐ టీడీపీ తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సందర్భంగా కోమటి జయరాం మాట్లాడుతూ... 'శాసనసభలో తీర్మానం చేసినందున అమరావతిని ఇంక ఎవరూ ఆపలేరు, కూటమి ప్రభుత్వానికి తిరుగులేదు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్ర అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు. రైతుల త్యాగాలను గౌరవించిన కూటమి ప్రభుత్వానికి తిరుగులేదు. ప్రభుత్వ సంకల్పం ముందు వైసీపీ కుట్రలు సాగవు. ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధికి ఎన్ఆర్ఐలు పూర్తి మద్దతు తెలియజేస్తున్నారు. దీనివల్ల రాష్ట్ర అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించడంతో పాటు పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముందుకు వస్తారు. ప్రజా రాజధాని అమరావతితో విదేశీ పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు మొగ్గు చూపుతారు. అమరావతి అంటే అభివృద్ధి, చంద్రబాబు నాయుడు అంటే విజన్' అన్నారు.

### పెట్టుబడులకు మార్గం సుగమం....

యుఎస్ఏ ఎన్ఆర్ఐ టీడీపీ నాయకుడు సాయి బొల్లినేని మాట్లాడుతూ "అమరావతి మన ఆంధ్రప్రదేశ్ గౌరవ రాజధాని. గత ఐదేళ్లపాటు మన రాష్ట్రానికి రాజధాని ఏది అనే ప్రశ్నకు సమాధానం చెప్పలేని అయోమయ పరిస్థితిని ప్రజలు ఎదుర్కొన్నారు. నేడు మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే స్థితిని తీసుకువచ్చిన దూరదృష్టి గల నాయకుడు నారా చంద్రబాబునాయుడు. ఒక్క కంపెనీని తీసుకురాకపోగా, ఉన్న కంపెనీలనే తరిమికొట్టిన ప్రభుత్వంగా జగన్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయింది. రాజధాని స్పష్టత లేకుండా రాష్ట్రాన్ని నడిపిన నాయకత్వం, అభివృద్ధిని వెనక్కి నెట్టిన దురదృష్టకర కాలంగా వైసీపీ పాలన గుర్తుండిపోతుంది. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని స్పష్టమైన దిశగా చంద్రబాబు పాలన కొనసాగుతోంది. అమరావతిని చట్టబద్ధ రాజధానిగా స్థిరపరచేలా సభలో తీసుకున్న నిర్ణయం అభినందనీయం, చారిత్రాత్మకం. రాజధాని అంశంపై స్పష్టత రావడంతో రాష్ట్రంపై పెట్టుబడిదారుల విశ్వాసం పెరిగి, భారీ పెట్టుబడులు వచ్చే దిశగా మార్గం సుగమమైంది. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా తీర్చిదిద్దే దిశగా కొత్త అధ్యాయం ప్రారంభమైంది. అమరావతిని కేంద్రంగా తీసుకుని సమగ్ర అభివృద్ధి వికేంద్రీకరణకు రూపకల్పన చేసిన చంద్రబాబుకు కృతజ్ఞతలు. రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములై నిరంతరం సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు" అన్నారు.

### ఆత్మ గౌరవానికి ప్రతీక అమరావతి

మరో ప్రముఖ ఎన్ఆర్ఐ మురళి వెన్నం మాట్లాడుతూ... "అమరావతి కేవలం రాజధాని కాదు, ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవానికి ప్రతీక. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర బిందువుగా ఎదగాల్సిన ఈ ప్రజా రాజధానిని గత పాలకులు అడ్డుకోవడంతో రాష్ట్ర పురోగతి దెబ్బతింది. యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితిని మరింత తీవ్రతరం చేశాయి. పెట్టుబడులు పరారయ్యాయి. "మూడు రాజధానులు" అంటూ రాష్ట్ర ప్రజలతో మూడు ముక్కులాట ఆడడంతో, రాష్ట్ర భవిష్యత్తుపై అనిశ్చితి పెరిగింది. నేడు చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమరావతిని శాశ్వత రాజధానిగా స్థిరపరిచే దిశగా చట్టబద్ధతకు తీర్మానం చేయడం హర్షణీయం. భవిష్యత్తులో ఎలాంటి అనిశ్చితి లేకుండా రాష్ట్రానికి స్పష్టమైన దిశను చూపించే నిర్ణయంగా ఇది నిలుస్తుంది. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా అమరావతి అభివృద్ధిని వేగవంతం చేయడం అత్యవసరం. అమరావతి బలపడితేనే ఆంధ్రప్రదేశ్ బలపడుతుంది' అన్నారు.

### తెలుగు జాతి చరిత్రలో నిలిచిపోతుంది

మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... 'నా రాష్ట్రానికి ఒక అద్భుతమైన రాజధాని ఉండాలి, తెలుగువారు ఆత్మగౌరవాన్ని మరలా కాపాడాలని భావించి 34 వేల ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా ఇవ్వడం ప్రపంచంలో ఎన్నడూ జరగలేదు. అది కేవలం చంద్రబాబు దూరదృష్టి, కార్యాచరణపై తెలుగువారికి ఉన్న నమ్మకం. ఐదు కోట్ల తెలుగువారి కల చెదిరిపోయింది. మూడు రాజధానులు అంటూ చెప్పి ఒక్క రాజధాని కూడా లేకుండా చేశారు. 2024లో ఎవరితో అయితే జగన్ మూడు ముక్కలాట ఆడాడో వాళ్ళే ప్రతిపక్షానికి కూడా పనికిరాకుండా జగన్‌ను ఇంట్లో కూర్చోబెట్టారు. అమరావతి రైతుల త్యాగానికి ఫలితంగా కూటమి ప్రభుత్వానికి పట్టంకట్టారు. ప్రజా రాజధానిని కాపాడుకున్నారు. ఇందులో ఎన్ఆర్ఐ టీడీపీ కృషి కూడా ఉండడం మనకు గర్వకారణం. భవిష్యత్తులో మరెవ్వరూ అమరావతిని రాజధానిగా మార్చకుండా ఉండేలా చట్టబద్ధత తీసుకువచ్చేందుకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీర్మానం చేయడం తెలుగు జాతి చరిత్రలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోతుంది' అన్నారు.

### భావితరాల భవిష్యత్తుకు భరోసా

ప్రముఖ ఎన్ఆర్ఐ భాను మాగులూరి మాట్లాడుతూ ఎన్నో ఆశలతో మొదలైన దేవతల రాజధాని నిర్మాణం 2019–24 మధ్య తుగ్లక్ పాలనకు నలిగిపోయింది. స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులు గడ్డుకాలాన్ని ఎదుర్కొన్నారు. చంద్రబాబుపై నమ్మకంతో వచ్చిన పెట్టుబడిదారులు జగన్ విధ్వంసకర విధానాలకు పారిపోయారు. ఇది కేవలం రాజధానికి చట్టబద్ధత తీసుకువచ్చే తీర్మానం మాత్రం కాదు. భావితరాల భవిష్యత్తుకు ఈ తీర్మానం భరోసా కల్పించింది. పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని తిరిగి తీసుకువచ్చిన తీర్మానం ఇది" అన్నారు.

జూమ్ సమావేశంలో ప్రముఖ ఎన్ఆర్ఐలు చందు గొర్రెపాటి, శివాని జాగర్లమూడి, హేమ ముప్పాళ్ల, లెనిన్ యర్రం, వెంకట్ కోగంటి, రామ్ వాంకిన, సుధాకర్ తురగ, కొల్లి ప్రసాద్, వాసు వలసపల్లి, అనిల్ ఉప్పలపాటి, నాగ్ నెల్లూరి, అమితాబ్ షేక్, భాస్కర్ అమ్మినేని, జనసేన నాయకులు విజయ్ గుడిసేవ, పలువురు ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వంటగదిలో రాజుకున్న యుద్ధం మంట

## ప్రత్యామ్నాయంగా కిరోసిన్ సరఫరా



పశ్చిమాసియా ఉద్రిక్తతలు మన వంట గదిలోనూ మంట పెట్టాయి. హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు అంతరాయం ఏర్పడటంతో దేశంలో గ్యాస్, ఇంధనాల కొరత నానాటికీ తీవ్రమవుతోంది. దీంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్ సమస్య తగ్గించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అన్ని రాష్ట్రాలకు సుపీరియర్ కిరోసిన్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు చమురు మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. కేవలం వంట, దీపాలు వెలిగించడం కోసమే షరతులకు లోబడి ఈ పంపిణీని చేపట్టనున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతో పాటు లైసెన్స్ పొందిన సర్వీస్ స్టేషన్లలో 2,500 లీటర్ల వరకు కిరోసిన్ నిల్వ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. 60 రోజుల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని కేంద్రం తెలిపింది. సుపీరియర్ కిరోసిన్ ఆయిల్ అనేది ముడిచమురు రిఫైనరీ ప్రక్రియ నుంచి వచ్చే ఉప ఉత్పత్తి. ఇది అత్యంత శుద్ధి చేసిన కిరోసిన్, దీన్ని ప్రధానంగా వంటకు, దీపాలు వెలిగించేందుకు వినియోగిస్తారు. సాధారణ లో-గ్రేడ్ కిరోసిన్తో పోలిస్తే ఇందులోనుంచి వెలువడే వాయువులు తక్కువ. పొగ కూడా తక్కువగా వెలువడుతుంది.

# బస్తర్‌లో నక్సలిజం అంతం : కేంద్ర హోం మంత్రి అమిత్ షా

మావోయిస్టులకు ఒకప్పుడు కంచుకోటగా ఉన్న ఛత్తీస్ గఢ్‌లోని బస్తర్లో నక్సలిజం దాదాపు అంతమైందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. నక్సలిజం నిర్మూలన చర్యలపై సోమవారం ఆయన లోక్ సభలో మాట్లాడారు. సమాజంలో అన్యాయాలకు పరిష్కార మార్గాలు రాజ్యాంగంలో ఉన్నాయని, ఆయుధాలు చేపట్టడం సరైన మార్గం కాదని చెప్పారు. చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఆయుధాలు పట్టుకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని నక్సలిజాన్ని సమర్థించే వారు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నా.. ఆదివాసీల జీవితాల్లో మార్పు



రాలేదని అమిత్ షా విమర్శించారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి ఎందుకు సాధించలేదని ప్రశ్నించారు. పేదరికం వల్ల నక్సలిజం విస్తరించలేదని, వామపక్ష తీవ్రవాదమే ఈ ప్రాంతమంతటినీ ఏళ్ల తరబడి పేదరికంలో ఉంచిందని ఆరోపించారు. మావోయిస్టులు సమాంతర ప్రభుత్వాన్ని నడిపారని, అభివృద్ధి పనులను అడ్డుకున్నారని, ప్రజలను ఓటు వేయకుండా నిరోధించారని చెప్పారు.ఎన్డీయే వచ్చాకే గిరిజనుల జీవితాల్లో మార్పులు వచ్చాయని చెప్పారు. నక్సలిజాన్ని దెబ్బతీసిన ఘనత ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలకే దక్కుతుందన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచి పెడతామని కేంద్రం ప్రకటిస్తూ వస్తోన్న విషయం తెలిసిందే. ఈ డెడ్లైన్ సమీపించిన వేళ అమిత్ షా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# టీవీకే అధినేత విజయ్ ఆస్తులు రూ.404.58 కోట్లు





తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న టీవీకే అధినేత విజయ్ జోసెఫ్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. పెరంబూర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆస్తుల వివరాలను అఫిడవిట్లో పొందుపరిచారు. మొత్తం రూ.404.58 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు, వాహనాలు వంటి ఇతర వివరాలనూ పొందుపరిచారు. నగదు రూపంలో తన వద్ద రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు విజయ్ తన ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.213 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్ఫైర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మారుతీ సుజుకీ స్విఫ్ట్, టీవీఎస్ ఎక్స్‌ఎల్ సూపర్ కూడా ఉన్నట్లు విజయ్ పేర్కొనడం గమనార్హం. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు. తన వద్ద 883 గ్రాముల బంగారం విలువ ఉందని, దాని విలువ సుమారు రూ.1.20 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు.ఇవి కాకుండా రూ. 198 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు విజయ్ తన అఫిడవిట్లో పేర్కొన్నారు. ఇందులో కొన్ని సొంతంగా కొనుగోలు చేసినవి కాగా మరికొన్ని వారసత్వంగా సంక్రమించినవి ఉన్నాయి. భార్య సంగీత పేరు మీద రూ.15 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.తనకు అప్పులు ఏవీ లేవని తెలిపారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అద్దె ఆదాయాలను తన ప్రధాన ఆదాయ వనరులుగా పేర్కొన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.184.53 కోట్ల ఆదాయం ఆర్జించినట్లు విజయ్ . 2023-2455 5.105.69 55 2022-235 5.198.71 5, 2021-225 5.237.46 5, 2020-2155 5.8.04 కోట్లు ఆదాయం వచ్చినట్లు విజయ్ పేర్కొన్నారు. తమిళగ వెట్రి కళగం అధినేత, నటుడు విజయ్ ఈ ఎన్నికల్లో రెండుఅసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తోన్న సంగతి తెలిసిందే.. పెరంబూర్, తూర్పు తిరుచ్చి నుంచి బరిలో దిగుతున్నారు. తాజాగా పెరంబూర్ స్థానంలో నామినేషన్‌దాఖలు చేశారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో డీఎంకే 164 స్థానాల్లో బరిలో దిగుతోంది. మరో 70 స్థానాలను కాంగ్రెస్ సహా తమ మిత్రపక్షాలకు కేటాయించింది. అటు టీవీకే అన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటికే పలు పార్టీలు తొలి విడత అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి.

## సీఎం స్టాలిన్ నామినేషన్

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ క్రమంలోనే ప్రచారం, నామినేషన్ల పర్వం జోరందుకుంది. తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, డీఎంకే నేత నామినేషన్ దాఖలు చేశారు. అటు టీవీకే అధినేత, నటుడు విజయ్ కూడా నామినేషన్ సమర్పించారు. వరుసగా మూడు సార్లు కొలతూరు నియోజక వర్గం నుంచి గెలుపొందిన స్టాలిన్ మరోసారి అక్కడ నుంచే తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం.. సీఎం రోడ్ షో నిర్వహించారు. "దిల్లీకి వ్యతిరేకంగా తమిళనాడు పోరాడుతోంది. ఈసారి గొప్ప విజయాన్ని అందుకోబోతున్నాం" అని స్టాలిన్ పేర్కొన్నారు.



# వలసదారులను తరిమేయాల్సిందే

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

గత పదేళ్లుగా అస్సాంలో అక్రమ చొరబాట్లను భాజపా ప్రభుత్వం అడ్డుకుందని, ఇదొక్కటే సరిపోదని, ప్రతి అక్రమ వలసదారునూ వెనక్కిపంపాల్సిందేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్నఐదేళ్లలో దేశంలోని ప్రతి అక్రమ వలసదారును పంపించివేస్తామని పేర్కొన్నారు.అస్సాంలోని డెకియాజులీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయనమాట్లాడారు. అక్రమ వలసదారులు అస్సాం యువత ఉపాధిని లాక్కుంటున్నారని,పేదల ఆహారాన్ని కొల్లగొడుతున్నారని తెలిపారు. చొరబాటుదార్లను రక్షించడానికేఓటర్ల జాబితాల సవరణను (సర్) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారనివిమర్శించారు. అస్సాంలో హ్యాట్రిక్ సాధిస్తామని భాజపా అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. మార్గరిటాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేశాయని విమర్శించారు.

# ఉగ్రవాది షబ్బీర్ అహ్మద్ అరెస్టు

## 26/11 మాస్టర్మైండ్ హాఫీజ్ సయీద్‌తో సంబంధాలు

భారత్లో దాడులకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లష్కరే తోయిబా ఆపరేటవ్ షబ్బీర్ అహ్మద్ లోన్‌ను అరెస్టు చేసినట్లు సోమవారం అధికారులు వెల్లడించారు. ఢిల్లీ సమీపంలో అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. షబ్బీర్ జమ్మూకశ్మీర్లోని శ్రీనగర్ జిల్లా. బంగ్లాదేశ్ కేంద్రంగా కార్యకలాపాలు. నిర్వహిస్తున్నాడు. పాకిస్థాన్ ఐఎస్ఐ ఆదేశాల మేరకు లష్కరే తరపున భారత వ్యతిరేక కార్యకలాపాలు నడుపుతున్నాడు. అందుకోసం భారత్లో చట్టవిరుద్ధంగా నివసిస్తోన్న బంగ్లా జాతీయులను నియమించుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాక్ పేరు బయటకు రాకుండా ఉండేందుకే ఈ ఎత్తుగడ వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆ క్రమంలో దిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అధికారులు 2007లో లోన్ను అరెస్టు చేశారు. అప్పుడు అతడి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 26/11 మాస్టర్మైండ్ హాఫీజ్ సయీద్‌తో సంబంధాలున్నాయని గుర్తించారు. 2018 వరకు తీహార్‌జైల్లో ఉన్న అతడికి బెయిల్ లభించడంతో బయటకు వచ్చాడు. తర్వాత మళ్లీ బంగ్లాకు వెళ్లిపోయాడు. మళ్లీ తన లష్కరే నెట్వర్క్‌ను పునర్నిర్మించాడు. అతడి కార్యకలాపాలపై నిఘా ఉంచిన అధికారులు తాజాగా అరెస్టు చేశారు.



# సహజీవన జంటకు కుటుంబ హెూదా



## జనగణన నేపథ్యంలో కేంద్రం ప్రకటన

దేశవ్యాప్తంగా జనగణనకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు సంబంధించిన నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఈసారి సహజీవన జంటలకు కుటుంబ హోదా ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. చాలాకాలంగా కలిసి ఉంటున్న వారిని ఇకపై ఒకే కుటుంబంగా గుర్తించాలని నిర్ణయం తీసుకున్నట్టు తాజాగా వెల్లడించింది. ఈ మేరకు జనగణన ప్రక్రియ వివరాలను రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ సోమవారం మీడియాకు వివరించారు. ప్రస్తుతం జరగనున్నది 16వ జనగణన. ఈ ప్రక్రియ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. రెండు దశల్లో దీన్ని చేపట్టనున్నారు. తొలిదశలో భాగంగా గృహ గణన చేపట్టనున్నారు. మొబైల్ యాప్ ద్వారా అధికారులు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల వివరాలు సేకరించనున్నారు. రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుంది. దీన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించనున్నారు. ఇంతకుముందెప్పుడూ లేనివిధంగా తొలిసారి స్వయంగా వివరాల నమోదుకు కేంద్రం ఈసారి అవకాశం కల్పించింది. జనగణన కోసం 33 ప్రశ్నలతో ఓ ప్రశ్నావళిని రూపొందించారు. ఇంటి యజమాని, అతని వ్యక్తిగత వివరాలు, కులం, కమ్యూనిటీకి సంబంధించిన వివరాలను ఇవ్వాల్సిఉంటుంది. ఇంట్లో ఉండే వారి సంఖ్య, వారి వయసు వంటి వివరాలను అధికారులు నమోదు చేసుకుంటారు. ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, బైక్, కారు, జీపు, వ్యాన్), గృహోపకరణాలు (రేడియో, టీవీ) వంటి వస్తువుల యాజమాన్యం గురించి ప్రజలను అడుగుతారు. తృణధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, మరుగుదొడ్లు వాడకం, వంటగది సౌకర్యాలు, వంటకు వినియోగించే ఇంధనం వివరాలు సేకరిస్తారు. ఈ వివరాలన్నీ అత్యంత గోప్యంగా ఉంటాయని రిజిస్ట్రార్ జనరల్ వెల్లడించారు. మన దేశంలో సాధారణంగా పదేళ్లకోసారి జనగణన నిర్వహిస్తారు. ఆఖరిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. కొవిడ్ కారణంగా 2021లో నిర్వహించాల్సిన జనగణనకు ఆటంకం ఏర్పడింది.

చైతన్యరథం

# 'ఖర్గ్'ను కమ్మేశారు!

- గ్రౌండ్ ఆపరేషన్‌కు అమెరికా రెడీ
- పశ్చిమాసియా యుద్ధంలో కీలక దశ
- ఎదుర్కోవడానికి సిద్ధమేనంటున్న ఇరాన్



పశ్చిమాసియా యుద్ధం కీలక అంకానికి చేరుకుంది. నెలపాటు యుద్ధం సాగిస్తున్నా లొంగని ఇరాన్‌ను తుది దెబ్బతీయడానికి అగ్రరాజ్యం అమెరికా సిద్ధపడుతోంది. ఇరాన్ గడ్డపై భూతల దాడులు జరిపేందుకు సన్నాహాలు చేస్తోంది. 3,500 మంది మెరైన్‌లు, సైనికులతో అమెరికా యుద్ధ నౌక యూఎస్‌ఎస్ ట్రిపోలీ ఈనెల 27న పశ్చిమాసియాకు చేరుకుంది. జపాన్‌లో విన్యాసాలు చేస్తున్న ట్రిపోలి యుద్ధనౌకను పశ్చిమాసియాకు తరలించారు. ఎన్ని దాడులు చేసినా ఇరాన్ లొంగే పరిస్థితి కన్పించకపోవడంతో ఆఖరి అస్త్రంగా భూతల దాడులు చేయడానికి అగ్రరాజ్యం సిద్ధమైంది.

సైనికుల మోహరింపును యూఎస్ సెంట్రల్ కమాండ్ నిర్ధారించింది. ట్రంప్ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నామని, అనుమతి రాగానే దాడులు ప్రారంభిస్తామని తెలిపింది. కాగా, 844 అడుగుల పొడవుండే ట్రిపోలి నౌక 20 నాటికల్ మైళ్ల వేగంతో పయనిస్తుంది. 44 వేల టన్నుల బరువును మోసుకుపోగల ఈ నౌక ఒకే సమయంలో 20 ఎఫ్-358 స్టెల్త్ ఫైటర్లు, ఎంవీ-22 ఆస్ప్రే విమానాలు, హెలికాప్టర్లను మోసుకుపోగలదు. కాగా, ఇరాన్‌పై భూతల దాడికి పెంటగాన్ కొన్ని వారాలనుంచి సిద్ధమవుతున్నదని, అమెరికా అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. ఈ కార్యాచరణలో ప్రత్యేక దళాలు, సాధారణ దళాలు కూడా ఉన్నాయి. అయితే ట్రంప్ ఏ ప్రణాళికకు ఆమోదం తెలుపుతారన్నది నిర్ధారణ కాలేదని పేర్కొన్నది.

## నెతన్యాహు చేతిలో పావుగా ట్రంప్

ఇరాన్‌లోని ఏ దీవులనైనా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించినా, భూతల దాడులు ప్రారంభించినా అమెరికా బలగాలు పర్షియన్ గల్ఫ్‌లోని సొర చేపలకు మంచి ఆహారంగా మారిపోతారని ఇరాన్ మిలిటరీ హెచ్చరించింది. ఈ మేరకు ఆ దేశ బ్రిగేడియర్ జనరల్ ఇబ్రహీం జోల్ఫఖారీ ఒక వీడియో ప్రకటన విడుదల చేస్తూ అమెరికా దళాలు ఏదైనా దాడి లేదా ఆక్రమణకు పాల్పడితే, అమెరికా బలగాలకు సమయం ఆసన్నమైనట్టేనని పేర్కొన్నారు. 'ఎప్‌స్టీన్' ఫైళ్లలో చిక్కుకున్న ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు చేతిలో పావుగా మారిపోయారు. అందుకే ఉగ్రవాద సంస్థ మొస్సాద్ ఒత్తిడికి తలొగ్గి ట్రంప్ ఇరాన్‌పై అక్రమంగా దాడులకు పాల్పడుతున్నారు' అని ఆయన ఆరోపించారు.

## అమెరికా దాడులకు మేం సిద్ధమే


అమెరికా భూతల దాడులు చేస్తే, ఎదుర్కోడానికి తాము సిద్ధమేనని ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్ మహమ్మద్ బఘర్ ఖలీబాఫ్ హెచ్చరించారు. తమ సైనిక దళాలు అందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. యూఎస్ జరిపే మిలిటరీ చర్యకు దాని మిత్ర దేశాలు కనుక సహకారం అందిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఒక పక్క ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నామంటూ బహిరంగంగా ప్రకటిస్తున్న అమెరికా, మరోవైపు ఇలా ప్రైవేట్‌గా మిలిటరీ దాడులకు సిద్ధపడుతున్న ద్వంద్వ వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## అంత సులభం కాదు..

పర్షియన్ గల్ఫ్‌లో ఇరాన్ ప్రధాన చమురు ఎగుమతి కేంద్రం ఖర్గ్ దీవిలో ఉంది. దానిని కనుక అగ్రరాజ్యం స్వాధీనం చేసుకుంటే ఇరాన్‌ను ఆర్థికంగా రెక్కలు విరిచినట్టు అవుతుందని, దీంతో దానికి తమ మాట వినడం తప్ప ఇరాన్‌కు మరో గత్యంతరం ఉండదని అమెరికా భావిస్తున్నది. ఇదంతా ఆఖరి నిమిషపు ప్రణాళిక కాదని, ఇది యుద్ధ క్రీడ అని అమెరికా మాజీ రక్షణ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.అయితే ఈదీవిని స్వాధీనం చేసుకోవడం అమెరికాకు అంత సులభం కాదు. కాగా అమెరికా ప్రారంభించనున్న భూతల దాడి ద్వారా ప్రధానంగా నాలుగు అంశాలను లక్ష్యంగా చేసుకుంది. అవి.. ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడం, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ సాధించడానికి ఉపయోగకారిగా ఉన్న లారక్ దీవిని లక్ష్యంగా చేసుకోవడం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ హక్కులు కోరుతున్న సమీప దీవులతో పాటు అబుముసాను స్వాధీనం చేసుకోవడం, ఈ ప్రాంతం నుంచి చమురును ఎగుమతి చేస్తున్న ఇరాన్ వాణిజ్య చమురు నౌకలను అడ్డుకోవడం.

## ఖర్గ్ దీవే ప్రధాన లక్ష్యం

ఇరాన్‌పై భూతల దాడి ద్వారా ఆ దేశ ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవాలని అమెరికా భావిస్తున్నది. ఇప్పటికే వేలాది యూఎస్ మెరైన్ సైనికులు పశ్చిమాసియాలో మోహరించి ట్రంప్ ఆజ్ఞల కోసం ఎదురు చూస్తున్నారు. ఇరాన్‌తో యుద్ధం నెలలు కాదు వారాల్లోనే ముగుస్తుందన్న అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో చేసిన వ్యాఖ్యలు ఈ యుద్ధ సన్నాహాలను బలపరుస్తున్నాయి. అయితే ఇరాన్ భూభాగంలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)ని ఎదుర్కోవడం అమెరికా సైనికులకు కత్తిమీద సాము లాంటిదే. తమ భూభాగంలోకి అమెరికా సైనికులు అడుగుపెడితే శవాలుగా మారి వెళతారని ఇప్పటికే ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది.



# మళ్లీ.. విస్తరిస్తున్న వైరస్!

- బీఏ 3.2 వేరియంట్‌తో కంగారు
- 23 దేశాల్లో కేసులు నమోదు

కోవిడ్‌కు చెందిన బీఏ 3.2వేరియంట్ మళ్లీ విజృంభిస్తున్నది. వైరస్ వేరియంట్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తోంది.సుమారు 23దేశాల్లో వేరియంట్‌కు చెందిన కేసులు నమోదైనట్టు అమెరికాకు చెందిన సీడీసీ పేర్కొంది. అమెరికా లోనూ భారీగా బీఏ 3.2వేరియంట్ కేసులు నమోదవుతున్నట్టు సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ పేర్కొంది. బీఏ 3.2వేరియంట్‌ను సికాడా వేరియంట్‌గా పిలుస్తున్నారు. అయితే చాపకింద నీరులా ఆ వైరస్ వేరియంట్ వ్యాపిస్తున్నట్టు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారీసంఖ్యలో ఆ వేరియంట్ మ్యుటేషన్లకు గురవుతున్నది. సార్స్ సీవోవీ2కి చెందిన బీఏ 3.2 వేరియంట్‌ను 2024లో తొలుత దక్షిణాఫ్రికాలో గుర్తించారు. జన్యుపరంగా బీఏ 3.2 వేరియంట్‌ను భిన్నంగా అంచనా వేస్తున్నారు. స్పైక్ ప్రోటీన్‌లో సుమారు 75 మ్యుటేషన్లు ఉన్నట్టు గుర్తించారు. బీఏ 3.2 వేరియంట్ సోకిన వారిలో సాధారణ కోవిడ్ లక్షణాలే ఉండనున్నాయి. గొంతు నొప్పి, దగ్గు, తెమడ, నీరసం, తలనొప్పి, జ్వరం లాంటి లక్షణాలు ఉంటాయి. కొందరిలో ఉదర సంబంధిత సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని సీడీసీ చెప్పింది. అమెరికాలోని సుమారు 25 రాష్ట్రాల్లో బీఏ 3.2వేరియంట్ కేసుల్ని గుర్తించారు. అమెరికా విమానాశ్రయాల వద్ద అంతర్జాతీయ పర్యాటకుల నుంచి సేకరించిన నాసల్ స్వాబ్ శ్యాంపిళ్లలో ఈవేరియంట్ ఉన్నట్టు అనుమానిస్తున్నారు. సికాడా స్ట్రెయిన్‌వల్ల భారీమొత్తం మరణాలు ఉండవంటున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టీకాలు కొంత వరకు పనిచేస్తాయని భావిస్తున్నారు.

# ఆ యురేనియంపై ట్రంప్ కన్ను!



ఇరాన్‌వద్దనున్న 60శాతం శుద్ధిచేసిన సుమారు 400 కేజీల యురేనియం స్వాధీనంపై అమెరికా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దేశ పత్రిక వాల్ స్ట్రీట్ కథనం వెలువరించింది. అణ్వాయుధ తయారీకి అవసరమైన స్థాయిలో ఆ యురేనియం శుద్ధి చేసి ఉండటంతో అగ్రరాజ్యం ఆందోళన చెందుతోంది. ఇప్పటికే ఇరాన్‌పై ఒత్తిడి తీసుకొచ్చి ఆ యురేనియంను అప్పగించేందుకు అంగీకరించేలా చేయడం యుద్ధ ముగింపు నిబంధనల్లో ఒకటిగా చేర్చమని ఒత్తిడి చేస్తున్నారు. దీంతోపాటు తన రాజకీయ మిత్రుల వద్ద కూడా టెహ్రాన్ అణు మెటీరియల్ ఉంచుకోకూడదని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఇరాన్ వాటిని చర్చల సమయంలో అప్పగించేందుకు అంగీకరించకపోతే.. బలవంతంగా స్వాధీనం చేసుకొనే అంశాన్ని కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్, ఈజిప్ట్, తుర్కియేలకు చెందిన మధ్యవర్తుల బృందం అమెరికా, ఇరాన్లతో పరోక్షంగా చర్చలు జరుపుతోంది. కాకపోతే ఇప్పటివరకు దీనిపై అమెరికా-ఇరాన్ నేరుగా చర్చలు జరపలేదు. యుద్ధం మొదలైన నాటినుంచి ట్రంప్ తన లక్ష్యాలను మారుస్తూనే ఉన్నారు. కానీ, ఆయన టెహ్రాన్ న్యూక్లియర్ బాంబు విషయంలో మాత్రం స్థిరమైన వైఖరిని అవలంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో వీటికోసం ఆయన ఎంతవరకైనా వెళతారన్న విషయం ఆసక్తికరంగా మారింది.

# కువైట్ పవర్‌ప్లాంట్‌పై క్షిపణి దాడి

పశ్చిమాసియాలో యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తోంది. తాజాగా కువైట్‌లోని విద్యుత్, నీటిశుద్ధి కర్మాగారాలపై ఇరాన్ దాడికి పాల్పడింది. ఈ ఘటనలో భారత్‌కు చెందిన కార్మికుడు మృతి చెందాడు. ఈమేరకు కువైట్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ క్షిపణి దాడి కారణంగా విద్యుత్, నీటిశుద్ధి కార్మాగారం వద్ద ఓ సర్వీస్ భవనం దెబ్బతిందని కువైట్ అధికారులు తెలిపారు. అయితే, ఈ ప్లాంట్ ఏ ప్రాంతంలోనిదో మాత్రం బయటపెట్టలేదు. ఘటన నేపథ్యంలో టెక్నికల్, ఎమర్జెన్సీ సహాయక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ప్లాంటు నిర్వహణ, అక్కడి పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇదిలాఉండగా, యూఏఈలో ఇటీవల ఓ భారతీయుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇరాన్ క్షిపణులను యూఏఈ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోవడంతో.. దాని శకలాలు వీధిలో పడి భారతీయుడు సహా మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు.



# ఆ రష్యా చమురు నౌకతో మాకు సమస్య లేదు: ట్రంప్



చమురు సంక్షోభంలో కూరుకుపోయిన క్యూబాకు అమెరికా ఒకింత ఊరట కల్పించింది. ఆ దేశానికి వెళ్లే రష్యా చమురు నౌకకు అనుమతిస్తామని వెల్లడించింది. గత కొంతకాలంగా క్యూబాకు చమురు రవాణా విషయంలో ట్రంప్ ఆంక్షలు పెట్టగా.. తాజాగా వాటిని కాస్త సడలించడం గమనార్హం. 7.3 లక్షల బ్యారెళ్ల ముడిచమురుతో రష్యా నౌక 'అనాటోలీ కొలోడ్కిన్' మార్చి 8న రష్యా పోర్ట్‌నుంచి బయల్దేరింది. ఇంగ్లిష్ ఛానల్ మీదుగా అట్లాంటిక్ చేరుకుంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఈ నౌక క్యూబాను చేరుతుందా? లేదా అనే సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలోనే దీనిపై ట్రంప్ తాజాగా స్పందించారు. "ఇప్పటికిప్పుడు క్యూబాకు చమురు చేరవేయాలని ఏ దేశం అనుకున్నా దాంతో నాకు సమస్య లేదు. అది రష్యా అయినా, కాకపోయినా నాకేం ఇబ్బంది లేదు. త్వరలోనే క్యూబా ప్రభుత్వం నేలకూలుతుంది" అని ట్రంప్ అన్నారు. ఆ తర్వాత రష్యా చమురు నౌకకు అనుమతినిస్తున్నట్టు అమెరికా మరో ప్రకటన చేసింది. ఈ నౌక మంగళవారం క్యూబాకు చేరుకునే అవకాశముంది. వెనెజువెలా అధ్యక్షుడు మదురో నిర్బంధం తర్వాత నుంచి ఆ దేశానికి చమురు రవాణా నిలిచిపోయింది. వారికి చమురు చేరవేసే దేశాలపై అధికంగా సుంకాలు విధిస్తానని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఒకానొక సమయంలో క్యూబాను స్వాధీనం చేసుకుంటానన్న వ్యాఖ్యలూ తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. ఈ క్రమంలోనే చమురు సంక్షోభం ఏర్పడటంతో అక్కడి ప్రజారవాణాపై తీవ్ర ప్రభావం పడింది. కొన్ని విమానాలూ నిలిచిపోయాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యానుంచి చమురు నౌక వెళ్లడం క్యూబాకు కాస్త ఊరటనిచ్చే విషయం.

చైతన్య రథం
సినిమా
మంగళవారం 31 మార్చి 2026 X

# సంజయ్.. లెజండరీ రికార్డు



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో బాక్సాఫీస్ రికార్డుల గురించి చర్చ మొదలైతే అందులో సౌత్ సూపర్‌స్టార్ల ఆధిపత్యమే ఎక్కువ. అయితే ఈ ట్రెండ్ మధ్య బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్‌దత్ సరికొత్త రికార్డు సృష్టించారు. మూడు వెయ్యి కోట్ల క్లబ్ చిత్రాల్లో నటించిన ఏకైక భారతీయ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సాధించారు. అందుకు ఆయన ఎంపిక చేసుకున్న విభిన్న పాత్రలే ప్రధాన కారణం. హీరోగానే కాకుండా విలన్, సపోర్టింగ్ రోల్స్, గెస్ట్ అప్పియరెన్స్‌లతోనూ భారీ విజయాల్లో భాగస్వామి కావడం ఆయన వెర్సటాలిటీకి నిదర్శనం. ఈ రికార్డు ప్రయాణం కెజిఎఫ్ చాప్టర్–2తో మొదలైంది. యష్ హీరోగా వచ్చిన చిత్రంలో 'అధీర' పాత్రలో సంజయ్‌దత్ నటనకు విశేష స్పందన లభించింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1200 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంజయ్ దత్‌కు పాన్ ఇండియా ఇమేజ్ తెచ్చిపెట్టింది. తర్వాత షారుఖ్‌ఖాన్ నటించిన జవాన్ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించిన సంజయ్ దత్, మరో వెయ్యి కోట్ల క్లబ్ చిత్రంలో భాగమయ్యారు. కొద్దిసేపే తెరపై కనిపించినప్పటికీ ఆయన పాత్రకు మంచి స్పందన వచ్చింది. ఇక దళపతి విజయ్ నటించిన లియోలో కీలక పాత్ర పోషించి మరో భారీ విజయాన్ని అందుకున్నారు. తాజాగా రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో వచ్చిన ధురంధర్–2 కూడా 1000 కోట్ల క్లబ్‌లో చేరడంతో సంజయ్ దత్ ఖాతాలో మూడో భారీ రికార్డు చేరింది. అయితే షారుఖ్ ఖాన్ 'పఠాన్', 'జవాన్' చిత్రాలతో రెండు 1000 కోట్ల క్లబ్ సినిమాలతో సత్తా చాటినప్పటికీ, మూడు సినిమాలతో సంజయ్‌దత్ అగ్రస్థానంలో నిలిచారు. ఇదే సమయంలో రణ్‌వీర్‌సింగ్ కూడా వరుసగా 'ధురంధర్', 'ధురంధర్–2' చిత్రాలతో భారీ విజయాలు సాధిస్తూ తన స్థానాన్ని బలపరుచుకుంటున్నారు. ట్రేడ్ వర్గాల విశ్లేషణ ప్రకారం, పెద్ద హీరోల సినిమాల్లో సంజయ్‌దత్ ఉండటం ఆ చిత్రాల హైప్‌ను మరింత పెంచుతోంది. తన ప్రత్యేకమైన వాయిస్, స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఆయన మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో మరింత బలంగా దూసుకెళుతున్న సంజయ్‌దత్, మారుతున్న కాలానికి అనుగుణంగా తనను తాను మలుచుకుంటూ బాక్సాఫీస్ రికార్డులు తిరగరాస్తున్నారు. ఆయన ప్రయాణం ఇప్పుడు యువ నటులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తోంది.

# "పిక్చర్ అభీ బాకీ హై మేరే దోస్త్"




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం స్పిరిట్ ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్. యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలకమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్‌లో వివేక్ ఒబెరాయ్ ఈ సినిమాపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆయన తన పాత్ర గురించి చెప్పిన మాటలు ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి రేకెత్తించాయి. ప్రెస్ మీట్‌లో ఒక రిపోర్టర్ ప్రశ్నిస్తూ.. యానిమల్ సినిమాతో బాబీడియోల్, అలాగే ధురంధర్ చిత్రంతో అక్షయ్ ఖన్నా విలన్లుగా స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చారని గుర్తుచేస్తూ, మీరు కూడా 'స్పిరిట్'తో అలాంటి రీ–ఎంట్రీ ఇస్తారా? అని అడిగారు. దీనికి స్పందించిన వివేక్ ఒబెరాయ్ తనదైన స్టైల్లో బాలీవుడ్ స్టైల్ డైలాగ్‌తో సమాధానం ఇచ్చారు. "పిక్చర్ అభీ బాకీ హై మేరే దోస్త్" అంటూ ఆసక్తికరంగా స్పందించారు. ఇంకా ఈ సినిమా కోసం తాను చాలా కష్టపడాల్సి ఉందని, తన పాత్రకు పూర్తి న్యాయంచేయడానికి డెడికేషన్‌తో పనిచేస్తున్నానని చెప్పారు. సందీప్‌రెడ్డి వంగా సినిమాల్లో పాత్రలు ఎంత పవర్‌ఫుల్‌గా, ఇంటెన్స్‌గా ఉంటాయో తెలిసిందే. అలాంటి దర్శకుడి చేతుల్లో తన పాత్ర మరింత బలంగా రూపుదిద్దుకుంటుందని వివేక్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. ఈవ్యాఖ్యలతో 'స్పిరిట్' సినిమాలో విలన్ పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని స్పష్టమవుతోంది. ఇప్పటికే ప్రభాస్ అభిమానులు ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. వివేక్ ఒబెరాయ్ కామెంట్స్‌తో ఈ అంచనాలు మరింత పెరిగాయి. 'స్పిరిట్' బాక్సాఫీస్ వద్ద మరోసారి భారీ రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తరువాత.. చాలా మార్పొచ్చింది!

బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ తాజా ఇంటర్వ్యూలో –మాతృత్వ దశపై క్రేజీ కామెంట్స్ చేశారు. 'నిజం చెప్పాలంటే.. తల్లిని అయ్యాక నాలో చాలా మార్పు వచ్చింది. ఇప్పుడు నేను ఆడపులిలా మారానని అనిపిస్తోంది. మునుపటికంటే నా జీవితాన్ని చూసే కోణం భిన్నంగా ఉంది. ఒకప్పుడు నాలో ఎన్నో భయాలుండేవి. ఇప్పుడు అవి ముఖ్యం కానట్టు అనిపిస్తుంది' అని కియారా వ్యాఖ్యానించారు. కియారా తన భర్త సిద్ధార్థ్ మల్హోత్రా గురించి మాట్లాడుతూ.. 'నా భర్త గురించి మీకు తెలుసు. తను ఎప్పుడూ సరదాగా ఉంటాడు. పెళ్లికి ముందు మామధ్య ఉన్న సరదా కబుర్లు, కలిసి ప్రయాణాలు చేయడంలాంటివి, పెళ్లి తర్వాతా ఉన్నాయి. నటీనటులుగా, సినిమా ప్రేమికులుగా ఆ చిత్రాల గురించి చర్చించుకోవడం మాకు చాలా ఇష్టం. ఇక నాకు ఎప్పుడూ నటిని అవ్వాలని ఉండేది. చిన్నప్పుడే నాలో ఆ కోరిక ఉందని మా తల్లిదండ్రులు పసిగట్టారు. వారి ప్రోత్సాహంతోనే చిత్రపరిశ్రమలోకి వచ్చి సక్సెస్ అయ్యాను' అని కియారా తెలిపింది.





# మళ్లీ.. గెటప్ ఛేంజ్

హీరో శర్వానంద్ మళ్లీ కొత్త సినిమా కోసం సరికొత్త లుక్‌లోకి రానున్నాడట. బైకర్ ప్రాజెక్టు కోసం బాగా సన్నబడిన శర్వా.. ఇప్పుడు మునుపటి లుక్‌లోకి మారనున్నాడట. శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్'సినిమాచేస్తున్నాడు శర్వా. అయితే, ఈ సినిమా కోసం శర్వానంద్ ఓల్డ్ లుక్‌లో కనిపించబోతున్నట్టు టాక్. ఫ్లాష్‌బ్యాక్‌లో వచ్చే కథలో శర్వానంద్ 60ఏళ్ల వ్యక్తిగా కనిపిస్తాడట. సినిమాలో రెండు ఎపిసోడ్స్‌లో ఈ లుక్ ఉంటుందట. గతంలో కూడా శర్వానంద్ ఓల్డ్ గెటప్‌లో కనిపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఆ ఓల్డ్ లుక్‌కి అనుగుణంగా మారతాడట. ఇక జూన్‌లో ఈ సినిమా షూట్‌ను స్టార్ట్ చేయనున్నారు. మొదటి షెడ్యూల్‌లో శర్వానంద్ ఎంట్రీ సీన్స్‌ను షూట్ చేస్తారని తెలుస్తోంది. ఇక ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. అయితే, గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' ఏవరేజ్‌గా నిలిచింది. దీంతో, ఎలాగైనా మళ్ళీ టాలీవుడ్‌లో తన తర్వాత సినిమాతో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల తెగ కష్టపడుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది.

## సెంటిమెంట్ చుట్టూ.. సన్స్

తమిళ స్టార్ హీరో సూర్య –వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా రానుంది. చిత్రంలో మమితా బైజు హీరోయిన్. సినిమా అవుట్ ఫుట్ చాలా బాగా వచ్చిందని.. సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ బాగున్నాయన్న టాక్ మొదలైంది. ముఖ్యంగా 20ఏళ్ల అమ్మాయికి 40ఏళ్ల వ్యక్తికి మధ్య ప్రేమపుడితే..ఆఅల్లరి అమ్మాయి, ప్రేమ అంటూ ఆ మధ్య వయస్కుడి చుట్టూ తిరిగే డ్రామాలో కూడా చాలా బాగా వర్క్ అవుట్ అయిందట. రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అలాగే వీళ్లిద్దరి మధ్య ఎమోషన్‌తోపాటు ఫన్‌ను కూడా చాలా బాగా చూపించారట. సూర్యకి పోటీగా మమితా బైజు నటించిన విధానం బాగుందన్న ఇండస్ట్రీ టాక్ ప్రాజెక్టుపై ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా కరెక్ట్‌గా సెట్ అయిందట. 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రాన్ని జులైలో రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. సినిమాపై భారీ అంచనాలున్నాయి.

# యమ జోరుమీద నయన్



సీనియర్ హీరోల పాలిటి కల్పతరువుగా మారింది లేడీ సూపర్‌స్టార్ నయనతార. మొన్న సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో కలిసి సందడి చేసిన ఈ అందాలభామ, ప్రస్తుతం బాలకృష్ణ, మలినేని గోపీచంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాలో బాలయ్యకు జోడీగా నటిస్తున్నది. త్వరలోనే ఈ సినిమా షూట్‌లో కూడా జాయిన్ కానుంది. ఇదిలావుంటే.. తాజాగా ఈ అగ్రతార మరో ప్రస్టేజియస్ మూవీకి కూడా సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సల్మాన్‌ఖాన్ హీరోగా పైడిపల్లి వంశీ దర్శకత్వంలో టాలీవుడ్ నిర్మాత దిల్‌రాజు నిర్మించనున్న బాలీవుడ్ సినిమాలో నయనతార కథానాయికగా ఎంపికైందట. ఇప్పటికే షారుక్‌ఖాన్‌కు జోడీగా 'జవాన్' చిత్రంలో నటించి, బాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్నది నయనతార. ఇప్పుడామె సల్మాన్‌తో జతకట్టనుండటం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం సల్మాన్ 'మాతృభూమి' అనే సినిమా చేస్తున్నారు. అది పూర్తయిన వెంటనే వంశీ పైడిపల్లి ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళుతుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.

# ఓటీటీకి..శివాజీ సినిమా



నటుడు శివాజీ, లయ ప్రధాన పాత్రల్లో వచ్చిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన చిత్రాన్ని శివాజీ స్వయంగా నిర్మించారు. అయితే, థియేటర్లలో చిత్రానికి మిశ్రమ స్పందనే వచ్చింది. అలాంటి సినిమా ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 3నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఓటీటీలో ఈ సినిమా ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలి. ఇక ఈ సినిమా విషయానికి వస్తే.. శ్రీరామ్ (శివాజీ) నిజాయతీపరుడైన పంచాయతీ కార్యదర్శి. కొత్తకోట సమీపంలోని హార్స్‌లీ హిల్స్‌లో భార్య ఉత్తర (లయ), కొడుకు బిట్టు అలియాస్ నితిన్ (రోహన్)తో కలిసి జీవిస్తుంటాడు. ఓ దీపావళి రోజున వాళ్ల ఇంటికి ఆ ఊరి ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్) వస్తాడు. అనూహ్యంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? అనే కోణంలో సినిమా సాగుతుంది.